THE ANDHRA PATRIKA MADRAS.

త్వరపడుడు! త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
[illegible] రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల పోస్టు బాక్సు 212 మద్రాసు 1

ఆంధ్రపత్రిక

31824

విశాలాంధ్రయందు 21 కేంద్రములలో
ప్రజలు తండోపతండములుగ వచ్చి చూచుచున్నారు.
యువ వారి
టింగ్‌రంగ
దర్శకుడు: బి ఎ సుబ్బారావు

Regd. N M ఎ పుట 39 ఎ చిక 83 FOU ER DE O HAR K K. N G SW RA RAO సోమవారం 23-6-1952 వెల 1 అణా హాలీ 0-1-2

అణుశక్తి పరిశోధనకు యూరప్‌లో బ్రహ్మాండమైన సంస్థ

డెన్మార్క్‌లోగాని, స్విట్జర్లాండులోగాని స్థాపన: శాస్త్రవేత్తల నిర్ణయం

కోపెన్‌హాగెన్, జూన్ 22: ఫ్రాన్సు, జర్మని, ఇటలి, బెల్జియం, హాలెండ్, స్విట్జర్లాండ్, డెన్మార్క్, నార్వే, స్వీడన్, యుగోస్లావియాలు కలిసి ప్రపంచంలోకల్లా పెద్ద అణుశక్తి పరిశోధనసంస్థను నెలకొల్పబోతున్నవి ఈ కేంద్రం డెన్మార్కులో గానీ, స్విట్జర్లాండ్‌లో గానీ ఏర్పాటుచేయబడుతుంది.

ఈ దేశాలకు చెందిన ప్రసిద్ధ శాస్త్రజ్ఞులు అనేకమంది కొన్ని వారాలపాటు యిక్కడ సంప్రదింపులు జరిపి, చివరకు ఈ నిర్ణయానికి వచ్చారని నిన్న రాత్రి ప్రకటించబడింది

ఈ సంస్థకు అమెరికన్ సహాయం కోరబడదు

నార్వే అణుశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఓ జాక ఈ సంస్థకోసం కాస్మోట్రాన్ నిర్మాణం జరిపిస్తారు ఈ సంస్థవల్ల తక్షణం కలిగేలాభం ఉండనప్పటికీ అణుసంబంధ విషయాల పరిజ్ఞానాన్ని మాత్రం చాలా పెంపొందిస్తుందనీ ఒకవారి ఇది పని ప్రారంభించిందంటే, అమెరికా యూరపుని అణుశక్తి పరిశోధనలో మించలేదనీ ఆయన అన్నారు

ఉత్తర అమెరికాఖండం

పెటాపా, జూన్ 21 ఉత్తర అమెరికాఖండం ఉత్తర పరిహద్దు పొడుగునా రాడారు యంత్రాలు నెలకొల్పబడుతున్నటు, కెనడా వైమానికదళం అమెరికా వైమానికదళం కలిసి సంయుక్తంగా ఈ ప్రతిపాదనలను నిర్వహిస్తాయనీ, కెనడా విదేశాంగశాఖ వెల్లడించింది

క్రిందటి మార్చినెల 31 వ తేదీనాటికి లెక్కపెడితే కెనడా సాయుధ వైమాన్యాలబలం 95894 దాకా వున్నట్లు తేలిందనీ, ఈ సంఖ్యను 115,000 కు పెంచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదనీ వెల్లడింపబడింది రక్షణశాఖాక్రింద ఈ సంవత్సరం 2000 మిలియన్ డాలర్లు వెచ్చించబడుతుంది

జర్మనీపై అగ్రరాజ్య సమావేశం జరపాలి

లీడ్స్, జూన్ 21 కూటమిగ అగ్రరాజ్యాలు కలిసి రహస్యంగా సమావేశమై జర్మనీ సమస్యను చర్చించాలని బ్రిటిష్ లేబర్ ప్రభుత్వంలో ఎటార్నీ జనరల్ గా పనిచేసిన హార్ట్‌లీ షాక్రాస్ నేడు స్వతంత్ర లేబర్ పార్టీ సమావేశంలో హెచ్చరించారు రష్యా అటువంటి సమావేశాన్ని కోరుతూ ఉన్నప్పుడు దానిని నిరాకరించటం మంచిదికాదని ఆయన అన్నారు అయితే బహిరంగ చర్చలవల్ల ఆశాహులు పెరిగి, సంకల్పం విఫలంకావచ్చును కనుక రహస్య సంప్రదింపులు జరపాలని ఆయన సూచించారు

తూర్పు జర్మనీలో రైతుల తిరుగుబాటు

బెర్లిన్, జూన్ 21 తూర్పు జర్మనీ పరిహద్దు తటస్థ ప్రాంతంలో "ఇండస్ట్రీ లేస్తున్న తూర్పుజర్మనీ ప్రభుత్వంబ్బందికై రైతులు కత్తులతోను కర్రలతోను దాడిచేశారు ఈ సందర్భంలో పలుకొలది తూర్పు జర్మన్లను పోలీసులుపట్టుకున్నారు వీరిలో ఒక 900 మందిని తప్ప తక్కిన వారివందరిని పోలీసులు దరిమిలాను విడిచిపెట్టారు రైతుల ప్రతితీర్మానాలకు భయపడి రష్యన్ అధికారులు సైనికవిన్యాసాలను రద్దుచేసినట్లు తెలుస్తున్నది, సైనికులెవ్వరు బారక్టు విడిచివెళ్లగూడదనికూడా ఉత్తర్వు చేయబడింది

తూర్పు జర్మనీలో పారిశ్రామిక కాలవ అనే కొత్తకాలవ ఒకటి తీయబడింది ఈ కాలవమీద పడవలు రాకపోకలు గూడా త్వరలోనే ప్రారంభం అవుతాయి అప్పటికి తూర్పు బెర్లిన్ ప్రజలు, పశ్చిమ జర్మనీలోడ్లమీదగానీ రైల్వేలమీదగానీ అధారపడవలసినఅవసరంవుండదు తూర్పు జర్మనీనుంచి పడవలు ఈ కాలవనుండా యెకాయెకన బాల్టిక్ రేవులకు చేరుకోవచ్చు

సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదం

ఇద్దరి మరణం

సికింద్రాబాద్, జూన్ 22 సింగరేణి బొగ్గు గనుల్లో నెంబరు రెండు గనిలో పైభాగం కూలి ఇద్దరు ఖనకులు చనిపోయారు ఒకనికి గాయాలు తగిలాయి ఈబొగ్గుగనుల మేనేజరు, ఇతర ఉద్యోగులు గనులకుపోయి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని చూచి వచ్చారు ఈప్రమాదం విషయం గనుల ఇన్‌స్పెక్టరుకు ఎరుకపరచబడింది

సత్యాగ్రహుల అరెస్టు

హైదరాబాద్, జూన్ 22 శ్రీ ఎం ఆర్ జి అయ్యంగార్ నాయకత్వాన నేడు సత్యాగ్రహం చేసిన 35 పోలీసు జట్టును నేడు పోలీసులు అరెస్టు చేశారు ఈ జట్టులో రెండు గురు సత్యాగ్రహులు వున్నారు

సీతారామ రెడ్డిగారు

రైల్వేశాఖ స్టేట్ మంత్రిగా నియామకం?

న్యూఢిల్లీ, జూన్ 21: హెచ్ సీతారామ రెడ్డిగారిని రైల్వేశాఖకు స్టేట్ మంత్రిగా నియమించవచ్చునని ఇక్కడ లాబీ వర్గాలలో నమ్మకంగా అనుకొంటున్నారు

ఆర్ కె పాటిల్

మధ్యప్రదేశ్ మంత్రిపదవి?

బాలాఘాట్‌లో ప్లానింగ్ కమిషన్ నుంచి శ్రీ ఆర్ కె పాటిల్ తొలగ వచ్చు శ్రీ పాటిల్ మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిపదవిని స్వీకరిస్తాడట (స్వ వి)

మైసూరు పతాకకు జాతీయ గీతానికి స్వస్తి

ముఖ్యమంత్రి హనుమంతయ్య గారి హామీ

బెంగళూరు, జూన్ 21 మైసూరు సంస్థానంలో ప్రత్యేక మైసూరు పతాకను ఎగురవేయడం, ప్రత్యేక జాతీయగీతం పాడడము త్వరలో ఆగిపోయితుంది మైసూరులో సంస్థాన పతాకను ఎగురవేయ గూడదని, సంస్థానగీతం పాడగూడదని త్వరలో ఉత్తరువులు జారీ అవుతవని ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యగారు ఎసెంబ్లీలో రాజ ప్రముఖ్ ఉపన్యాసంపై చర్చ జరిగినప్పుడు సభ్యులు చేసిన విమర్శలకు సమాధానమిస్తూ తెలిపారు భారత రాజ్యాంగ విధానంయొక్క పరిధిమైన శక్తి ప్రభుత్వాల అవసరమవడంవల్ల మైసూరులోగూడా ఒక జాతీయ గీతమనే ఒక్క జాతీయ పతాకనే ఉపయోగించడం అవసరమని శ్రీ హనుమంతయ్యగారు అన్నారు రాజప్రముఖుడు చేసిన ఉపన్యాసానికి సభవారు కృతజ్ఞత తెలిపారు

లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ

బుధవారం, జూన్ 21: లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ సమావేశం 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు రాజాజీ హాల్లో జరుగుతుంది కార్యవర్గ సమావేశం అవ్వాళ ఉదయం 9 30 గంటలకు పార్టీ కార్యాలయం వద్ద జరుగుతుంది

రొట్టె ముక్క

బెర్లిన్, జూన్ 21 మనుష్యులు కంచుసు అన్ని పనులకూ వాడేరొట్టెలు కొనబడిన ఒక రొట్టెముక్క తూర్పు జర్మనీలోని టురింగియాఅనేచోట ఒక గనులో దొరికింది ఇది ఎంతమాత్రం పెడిపోకుండా ఉన్నది

27వేల మంది కొరియన్ యుద్ధఖైదీల విడుదల

సమితి సైనికకార్యాలయ నిర్ణయం

టోకియో, జూన్ 22: మిత్రరాజ్యాల సైనిక కార్యాలయం నేడు 27,000 మంది కొరియన్ నిర్బంధితులను విడుదలచేస్తూ ఉత్తరువు చేసింది ఇందులో అధికసంఖ్యాకులు యుద్ధఖైదీలే

యుద్ధఖైదీల విషయమై ఇంతవరకూ ఎటువంటి పరిష్కారమూ కుదరలేదు సంప్రదింపులు కూడా జరుగకూడా ఉన్నవి

ఈ ఖైదీలంతా దక్షిణ కొరియన్ పౌరులేనని, వీరిలో కొందరు బలవంతాన ఉత్తర కొరియన్ సైన్యంలో చేరారనీ, మరికొందరిని మిత్రసేనలే ప్రతికూల చర్యలు జరపకుండా చేసే నిమిత్తం నిర్బంధించినవనీ మిత్రరాజ్య సైన్య ప్రకటన తెలుపుతున్నది

కాజేయుద్ధ ఖైదీలపట్ల అమెరికన్ల వైఖరి

మాంటెరే (కాలిఫోర్నియా) జూన్ 21 కొరియాలో ఉన్న కమ్యూనిస్టు యుద్ధఖైదీల కోసేడ్వీప నిబిరంలో మిత్రరాజ్య చర్యనేనాని అలజంబించిన వైఖరి అసహ్యకరంగానూ, అమానవీకరంగానూ ఉన్నదంటూ అమెరికన్ సైన్యంలో జూనియర్ అయిన పి చాస్ ఇటీవల మిత్రరాజ్య చర్యసేనాని జనరల్ మార్క్ క్లార్క్‌కు ఒక లేఖనుపంపాడు ఆరుదువల్ల ఇతడిమీద క్రమశిక్షణను అతిక్రమించినందుకు విచారణజరిపి అతడిపదోన్నతి పొందుటకు నుంచి మొదటిక్లాసు ప్రైవేటు వరకు దాకు తగ్గించటం, 6 నెలలపాటు జీతాన్ని నిలిపివేయటం జరిగింది

రాజకీయ ప్రతిష్టంభన

రాజీ తీర్మానం

పూసాన్, జూన్ 21: అధ్యక్షుడు సింగ్మన్‌రీకి పార్లమెంటుకు మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేనిమిత్తం దక్షిణ కొరియా శాసనసభలో ఒక రాజీ తీర్మానం ప్రతిపాదించబడింది, కాని ఈతీర్మానంమీద చర్చ జరుగుతుందగా మధ్యలో డెమొక్రాటిక్ నేషనలిస్టుపార్టీ సభ్యులు సభలో నుంచి లేచిపోవటంవల్ల కోరం లేక తీర్మానాన్ని వోటుకు పెట్టడానికివీలు లేకపోంది

ఈ రాజీ తీర్మానంలోని ముఖ్యాంశాలివి - సింగ్మన్‌రీ కోరుతున్నట్లు అధ్యక్షుడు ప్రజలచేతనే ఎన్నికోబడాలి, పార్లమెంటులో ఇప్పటివలె ఒకసభ కాకుండా ఎగువసభ దిగువ సభ రెండూ వుండాలి

ప్రతిపక్షులు కోరుతున్నట్లు మంత్రివర్గం అధ్యక్షునికికాక పార్లమెంటుకే బాధ్యమై వుండాలి

అధ్యక్షునికిగాని మంత్రివర్గానికిగాని శాసనసభను రద్దుచేసే అధికారం ఉండదు

ఐక్యరాజ్య సమితి కార్యదర్శికి కెనాడా లేఖ

ఒటావా, జూన్ 21 దక్షిణ కొరియాలో జరుగుతున్న రాజకీయ సంక్షోభాలను గురించి ఆందోళన వెలిబుచ్చుతూ, కెనడాప్రభుత్వం ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ట్రిగ్వేలీకి వ్రాసిన ఒకలేఖ కొరియా విషయాలపై విదేశాంగ మంత్రి శ్రీ లెస్టర్ బి పియర్సన్ పార్లమెంటులో ఇచ్చిన సమాధానంలో వెల్లడిచేశారు కొరియాలో దురాక్రమణను ప్రతిఘటించటం, అర్థికంగా ఆదేశాన్ని పునరుద్ధరించడం ఇవి ఐక్యరాజ్యసమితి పెట్టుకున్న లక్ష్యాలు; ఈ లక్ష్యాలను సాధించటంలో దక్షిణకొరియా ఐక్యరాజ్యాలకు సహాయం చేసేదిపోయి, అంతఃకలహాలతో ఐక్యరాజ్య సమితికి లేనిపోని చెడదనం తెచ్చిపెడుతోంది ఈ అంతః కలహాలవల్ల కొరియాలో ప్రజాస్వామ్య విధానానికి భంగంకాకుండా చూడవలసిందని కెనడా ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి కార్యదర్శికి ఆ లేఖలో విజ్ఞప్తిచేసింది

హెర్బర్ట్ మాక్నైల్ సూచన

లండన్ జూన్ 20 ఐక్యరాజ్యసమితివారు కొరియాయుద్ధ విరమణ సంప్రతింపులను ఇక్కడికి మిలిటరీ ప్రతినిధులద్వారా కాకుండా పైస్థాయికి తీసుకువెళ్లి ఉన్నతాధికారుల ద్వారా నడిపించడానికి ప్రయత్నించాలని కూలీ కార్మిక ప్రభుత్వ స్టేట్ మంత్రి హెర్బర్ట్ మాక్నైల్ కామన్సుసభలో ఈ వేళ సూచించాడు.

కెనాడా ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఇప్పించగలమని మిత్రరాజ్యాల వారు గనుక ఆదేశానికి హామీ ఇచ్చినట్లయితే, కొరియా యుద్ధవిరమణ రాయబారాలు త్వరలో ఫలప్రదం అయే అవకాశం ఏర్పడుతుందనికూడ ఆయన సలహా ఇచ్చారు

కాని విదేశాంగశాఖ, సహాయకార్యదర్శి ఆంథోనీ బట్టింగ్, "కెనాడా ఆవిధంగా తాము ఆశకల్పించినప్పటికీ, యుద్ధ విరమణ రాయబారాలలో ప్రతిష్టంభన తొలగుతుందని తోచదనిజవాబిచ్చారు

ట్యూనీషియా సమస్య

ఫ్రెంచి ప్రభుత్వ ధోరణి

పారిస్, జూన్ 20 ఫ్రెంచి పార్లమెంటులో గత రాత్రితో ట్యూనీషియాను గూర్చిన చర్చ ముగింపుకు వచ్చింది అయితే ఇది పూర్తిగా ప్రతిపక్షం సంస్కరణలను ఆమోదించనూ లేదు, తిరస్కరించనూ లేదు కడ్డు విరగని విధంగా, పొమ్మనాలని విధంగా ఈచర్చ ముగిసింది

అయితే ఈ సంస్కరణలను విమర్శిస్తూ అటు దక్షిణ పక్షీయులు, ఇటు వామ పక్షీయులు ప్రతిపాదించిన ఆరు తీర్మానాలను ఈ పార్లమెంటు త్రోసివేసింది ఈ సంస్కరణలు తుస్సుమనేలేవని ట్యూనీషియన్ వాంఛితులకు తీర్పునని పోషలిస్టులు విమర్శించారు.

గాంధీ స్మారకనిధి

న్యూఢిల్లీ జూన్ 21: "గాంధీ స్మారకనిధి" తాలూకు కుష్ఠవ్యాధినివారణ కమిటీ ఈవేళ ఇక్కడ మావ్లంకర్ గారి అధ్యక్షతన సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి చర్చించింది వైద్య విద్యార్థులను కొంతకాలం దిని కమిటీ ఖర్చుమీద చదివించి కుష్ఠవ్యాధి నివారణ కార్యక్రమానికి వారిని వినియోగించాలని నిశ్చయించబడింది కుష్ఠవ్యాధి ప్రబలంగా వున్న 15 ప్రదేశాలలో చికిత్సాలయాలు ఏర్పాటుచేయడానికికూడా కమిటీ వారు నిశ్చయించారు

ఇండియా జమబాధితులకు చైనా సహాయం

న్యూఢిల్లీ, జూన్ 21: ఇండియాలోని జమబాధిత ప్రజలకు సహాయం చేసే నిమిత్తం చైనా రెడ్ క్రాస్ సంఘం పంపిన 4,21 941 రూపాయలను ఢిల్లీలో చైనా ప్రతినిధి మిస్టర్ సేను భారత రెడ్ క్రాస్ సంఘ ప్రముఖులకు అమృత కౌరుకు సమర్పించారు.

హిందీ విషయంలో ఇతరులు ఆందోళనపడ నక్కరలేదు

విలేఖరుల గోష్ఠిలో నెహ్రూ వాతవు

న్యూఢిల్లీ, జూన్ 21 - "హిందీభాషను ప్రవేశపెట్టే విషయమై ఇతర ప్రాంతాల వాళ్లు ఆందోళన పడుతున్నట్లు నేను గుర్తించాను అయితే వారట్లా ఆందోళన పడేందుకు తగిన హేతువు లేదు," అని భారత ప్రధాని పండిత నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ హెచ్చరించారు

"హిందీ విషయమై కేంద్రం తీసుకునే చర్యలనుచూసి ఆందోళన చెందే అగత్యం కనిపించటంలేదు మన జాతీయ వ్యవహారాలను ఇంగ్లీషులోనూ, హిందీలోనూ జరుపుకొనక తప్పదు చాలా కాలంవరకూ ఇంగ్లీషులోనే మాటిని జరుపుకున్నప్పటికీ, చివరకు హిందీలోకి మారకతప్పదు కాబట్టి హిందీని ప్రోత్సహించటానికి కేంద్రం ప్రయత్నించటంలో తప్పేమీలేదు

కేంద్రం హిందీని ప్రోత్సహిస్తూ దాని ప్రచారంకోసం తనకున్న స్వల్ప ధనంలోనే కొంత రాష్ట్రాలకు ఇస్తున్నదిగ. ఇప్పుడు పార్లమెంటులో కూడా నూటికి 95 వంతులు వ్యవహారాలు ఇంగ్లీషులోనే జరుగుతున్నవి హిందీలో మాట్లాడాలనుకునే కొద్దిమంది ఇంగ్లీషురాని కొందరు మాత్రమే హిందీలో మాట్లాడుతున్నారు" అని ఆయన వివరించారు.

భూపత్ పలాయనం

"పాకిస్థాన్ బందిపోటు దొంగ భూపత్ విషయమై పాకిస్థాన్ ప్రభుత్వంతో మనకు తగాదా ఏమీలేదు అతణ్ణి పట్టిఇచ్చే విషయమై మామూలు పద్ధతిలోనే సంప్రదింపులు జరుగుతున్నవి. భూపత్ ను పట్టుకు నేందుకు నియమించబడ్డ పోలీసు ఉద్యోగి 60, 70 రోజులు భూపత్ ని వెంటాడాడు ఒకటి రెండుసార్లు దాదాపుగా పట్టుకున్నాడు కాని కొంతమంది ఘరానా వ్యక్తులు భూపత్ కి తోడ్పడినట్లు కనిపిస్తున్నది" అని ఆయన తెలియజేశారు

క్రిమియుద్ధ నిషేధం

క్రిమియుద్ధ నిషేధానికి ప్రతిపాదించబడ్డ అంతర్జాతీయ నియమాలిని అన్ని దేశాలూ ఆమోదించాలి అట్లాంటిక్ ఒప్పందం బలసరాజ్యాలను పోలక దేశాలకింద ఉంచటానికి తోడ్పడుతున్నదని నేను పార్లమెంటులో విమర్శించినప్పుడు ఇండియాలోని ఫ్రెంచి పోర్చుగీస్ అధివేశాలను దృష్టిలో పెట్టుకుని అనలేదు

చైనా ఇండియాకు లక్షటన్నుల బియ్యాన్ని ఇస్తున్నందుకు కృతజ్ఞులం టిబెట్‌లోని గ్యాంట్సీనుంచి భారత సేవలను తొలగించవలసిందని చైనా అడగలేదు వ్యాపార మార్గాల రక్షణకు టిబెట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటోనే మన సేవల్ని ఉపయోగించుకుంటాము" అని ఆయన వివరించారు

లోటు బడ్జెట్ పద్ధతిమీద వచ్చిన విమర్శలకు ఆయన జవాబిస్తూ ఆవిధానానికి రెండు మార్గాలున్నవని అన్నారు ప్రజలదగ్గర అప్పులు తీసుకొనటంఒకటి, నోట్లు అచ్చువేయటం రెండవది రెండవ మార్గం ప్రమాదకరం కనుక, మొదటిమార్గాన్ని అనుసరించటానికి ప్రభుత్వం సిద్ధమని ఆయన అన్నారు

'మత తత్వం, వ్యక్తి దూషణ కూడదు'

నెహ్రూ హితవు

న్యూఢిల్లీ, జూన్ 21 మత తత్వ భూయిష్టమైన వ్రాతలను, వ్యక్తులను దూషించే వ్రాతలను వ్రాయవలదని నెహ్రూ నేడు పత్రికా రచయితలను కోరారు భారత దేశమునందలి పత్రికలలో విశేషభాగం ఉదాత్తంగా వ్రాస్తున్నందుకు పండితుడు పంతోస్థానం ఇలా అన్నారు "కొన్ని దేశభాషా పత్రికల ధోరణి ముఖ్యంగా హిందీ పత్రికల ధోరణి ఆశ్చర్యకరంగా వున్నది. అవి వ్యక్తుల విషయమై వ్రాస్తున్నవి విపరీతమైన భాషను, అశ్లీలమైన భాషను వాడుతున్నవి. ఈ విషయంలో మనం ఒక ప్రమాణాన్ని నెలకొల్పాలి మతి ప్రసక్తి కూడదు, వ్యక్తిదూషణ కూడదు."

మద్రాసు కౌన్సిల్‌కు రాజాజీ నామినేషన్

నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ జూన్ 21 "ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎగువ సభకు నామినేట్ చేయటం విషయమై మీ అభిప్రాయం ఏమిటి?" అని ఒక విలేఖరి నేడు విలేఖరుల గోష్ఠిలో పండిత నెహ్రూని ప్రశ్నించాడు

దానికి ఆయన ఇచ్చిన జవాబులు ఇవి

"ఒకనియమం చూస్తే, అది కోరదగిన విషయంకాదు, ఎగువసభ నామినేషన్ అన్నది రాజకీయాల్లోకి దిగని కళాకారులు, ఇంజనీర్లు, కవులు మొదలైన వాళ్లకోసం ఏర్పాటుచేయబడ్డది మామూలు పరిస్థితుల్లో ఆ సభకు రాజకీయ వారులను నామినేట్ చేయటం యుక్తంకాదు

అయితే మద్రాసులో పరిస్థితులు మామూలుగాలేవు అక్కడ చాలా క్లిష్ట పరిస్థితులు ఏర్పడినవి రాజాజీని ఎన్నికలకు నిలబడమని కోరటం, ఎన్నికల భారాన్ని మోయమనటం చాలా చిక్కుయిన విషయం అయినది అది ఒక ప్రత్యేక విషయం రాజాజీని నామినేట్ చేసినట్లూ, ఆయన్ని పార్టీ నాయకుడుగా ఎన్నుకున్నట్లూ ఒక రోజు ముందుగా మాత్రమే నాకు తెలిసింది దానిమీద నేను బాగా ఆలోచించి వ్యవహారాన్ని అక్కడి ప్రజలకే వదిలివేశాను"

భూపత్ పలాయనం

"పాకిస్థాన్ బందిపోటు దొంగ భూపత్ విషయమై పాకిస్థాన్ ప్రభుత్వంతో మనకు తగాదా ఏమీలేదు అతణ్ణి పట్టిఇచ్చే విషయమై మామూలు పద్ధతిలోనే సంప్రదింపులు జరుగుతున్నవి. భూపత్ ను పట్టుకు నేందుకు నియమించబడ్డ పోలీసు ఉద్యోగి 60, 70 రోజులు భూపత్ ని వెంటాడాడు ఒకటి రెండుసార్లు దాదాపుగా పట్టుకున్నాడు కాని కొంతమంది ఘరానా వ్యక్తులు భూపత్ కి తోడ్పడినట్లు కనిపిస్తున్నది" అని ఆయన తెలియజేశారు

క్రిమియుద్ధ నిషేధం

క్రిమియుద్ధ నిషేధానికి ప్రతిపాదించబడ్డ అంతర్జాతీయ నియమాలిని అన్ని దేశాలూ ఆమోదించాలి అట్లాంటిక్ ఒప్పందం బలసరాజ్యాలను పోలక దేశాలకింద ఉంచటానికి తోడ్పడుతున్నదని నేను పార్లమెంటులో విమర్శించినప్పుడు ఇండియాలోని ఫ్రెంచి పోర్చుగీస్ అధివేశాలను దృష్టిలో పెట్టుకుని అనలేదు

చైనా ఇండియాకు లక్షటన్నుల బియ్యాన్ని ఇస్తున్నందుకు కృతజ్ఞులం టిబెట్‌లోని గ్యాంట్సీనుంచి భారత సేవలను తొలగించవలసిందని చైనా అడగలేదు వ్యాపార మార్గాల రక్షణకు టిబెట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటోనే మన సేవల్ని ఉపయోగించుకుంటాము" అని ఆయన వివరించారు

లోటు బడ్జెట్ పద్ధతిమీద వచ్చిన విమర్శలకు ఆయన జవాబిస్తూ ఆవిధానానికి రెండు మార్గాలున్నవని అన్నారు ప్రజలదగ్గర అప్పులు తీసుకొనటంఒకటి, నోట్లు అచ్చువేయటం రెండవది రెండవ మార్గం ప్రమాదకరం కనుక, మొదటిమార్గాన్ని అనుసరించటానికి ప్రభుత్వం సిద్ధమని ఆయన అన్నారు

క్షామపీడిత చిత్తూరు జిల్లాకు అమెరికన్ల ఆహార సహాయం

బాల్టిమూరు, జూన్ 21: భారతదేశమువందలి చిత్తూరుజిల్లాలో క్షామనివారణకై అమెరికన్ క్రైస్తవులు దానంచేసిన ఆహారపదార్థాలను, పదిలక్షల పౌనులకు మించిన తూకం కలవాటి మూడు కాన్వాయిలోకి యెక్కిస్తున్నారని పి టి ఐ ప్రత్యేక విలేఖరి పి పాగిల్ తెలియజేస్తున్నారు క్షామనివారణకుగాను అమెరికన్ క్రైస్తవమత ప్రచారకసంస్థవారు గోధుమలు, బియ్యము కాయధాన్యాలు పంపుతున్నారు

ఇండియా నేపాలు విమానసర్వీసు రద్దు

ఖట్మాండు ప్రభుత్వ చర్య

ఖాట్మాండు జూన్ 21 ఇండియన్ నేషనల్ ఎయిర్ వేస్ కలకత్తా ఖాట్మాండూ విమాన సర్వీసును తిరిగి ఉత్తరువు జారీ అయ్యేవరకు వెంటనే ఆపవేయాలని నేపాల్ ప్రభుత్వం వారు నేడు ఉత్తరవు చేశారు ప్రయాణీకులను రక్షితంగా తీసుకొని వెళ్లుతామని హామీ యివ్వకపోవడం వల్లను అధికారులు ఉత్తరువులను శిరసావహించక పోవడంవల్లను సర్వీసు ఆపివేశామని నేపాలు అధికారులు అంటున్నారు ఈనిర్ణయాన్ని నేపాలు ప్రభుత్వం ఖాట్మాండూలోని భారత రాయబారికి తెలిపారనీ నమ్మకంగా తెలుస్తున్నది విమానం ఇంజిను చెడిపోవడం వల్ల అదిసరిగ్గా యెగురుతుందో లేదో చూచి తరువాత ప్రయాణికులను తీసుకొని పోవాల్సిందని నేటి ఉదయం కోరారు కాని వైమానికులు ఉత్తరువులను శిరసావహించలేదు పైగా ప్రధానిని తిట్టారు మంత్రులను అందరి యెదుట వైమానికులు తిట్టడం పరిపాటి అయిపోయింది ఈ విషయం ప్రధాని కోయిరాలా భారతరాయబారి దృష్టికి తీసుకొనివచ్చారు అని అధికారులు అన్నారు

పత్రికా ఆపుదల

నేపాలు ఏకైకదైనిక పత్రిక 'ఆవాజ్' నేడు ప్రచురణను ఆపివేసింది నేపాలు హోంశాఖమంత్రి నిరుత్సాహ పరచడంవల్లను నిరాకరించకపోవడంవల్లను పత్రికను ఆపివేయాల్సి వచ్చిందని పత్రిక ఆర్థిక స్థితి గూడా కొంతవరకు ఇందుకు కారణమని పత్రికా యజమానులలో ఒకరు అన్నారు

శ్రీమతి దుర్గాబాయి

న్యూఢిల్లీ జూన్ 22 శ్రీమతి గుమ్మిడిల దుర్గాబాయిగారు లేపు ప్లానింగ్ కమిషన్ సభ్యత్వాన్ని స్వీకరిస్తారు ఈ విషయమై ప్రధాని నెహ్రూ నిన్న ఆమెతో సంప్రదింపులు జరిపారు

(స్వ వి)

కాశ్మీరు రాజరికం భవిష్యత్తు

మంగళవారంనాడు షేక్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్, జూన్ 21 కాశ్మీరులో రాజరికం భవిష్యత్తు విషయమై కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా మంగళవారం నాడు ఒక ముఖ్యమైన ప్రకటనను, విధానానికి సంబంధించినదాన్ని చేస్తారని అనుకొంటున్నారు న్యూఢిల్లీకి చెల్లిన రాయబారవర్గ నాయకుడు మిర్జా అఫ్‌జల్ బేగ్ నేటి ఉదయం శ్రీనగరుకు తిరిగి వచ్చారు ఢిల్లీలో కాశ్మీరురాయబార వర్గం పండిత నెహ్రూ మన్నన భారత మంత్రులతో జరిపిన సంభాషణల గూర్చి మిర్జా అఫ్‌జల్ ఇదివరకే షేక్ అబ్దుల్లాకు వివరంగా తెలిపారు

ఫ్రెంచి ఇండియాలో సత్యాగ్రహ సంకల్పం

ఫ్రాన్సుకు కారికల్ యువకుల శ్రీముఖం

నాగపట్నం జూన్ 21: ఫ్రెంచి భూభాగాల వన్నిటిని భారత యూనియనులో లీనం చేయాలనే బాంధవ్యాన్ని ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరించకపోతే గాంధి మహాత్ముని పద్ధతి ననుసరించి శాంతి యుతమైన సత్యాగ్రహం ప్రారంభించ కారికల్ జాతీయ యువజన కాంగ్రెస్ నిశ్చయించిందని యిక్కడికి వార్త వచ్చింది జులై 31వ తేదీ లోగా ఈ కోర్కెను అంగీకరించాలనీ, లేకపోతే సత్యాగ్రహం ప్రారంభ మవుతుందనీ కారికల్ యువజన కాంగ్రెస్ ఫ్రెంచి ప్రభుత్వ ఖండాంతర శాఖ మంత్రికి శ్రీముఖం పంపారని తెలుస్తున్నది ఆర్థికంగా వైజ్ఞానికంగా చారిత్రకంగా, సైన్సర్గికంగా ఫ్రెంచి ఇండియా భారత దేశంలో ఏకమవ్వాలని ఈ శ్రీముఖం తెలుపుతూ ఫ్రెంచివారు దేశంనుండి శాంతంగా వెళ్లిపోవాలని కోరుతున్నది

సీతారామ రెడ్డిగారు రైల్వేశాఖ స్టేట్ మంత్రిగా నియామకం?

న్యూఢిల్లీ, జూన్ 21: హెచ్ సీతారామ రెడ్డిగారిని రైల్వేశాఖకు స్టేట్ మంత్రిగా నియమించవచ్చునని ఇక్కడ లాబీ వర్గాలలో నమ్మకంగా అనుకొంటున్నారు

ఆర్ కె పాటిల్

మధ్యప్రదేశ్ మంత్రిపదవి?

బాలాఘాట్‌లో ప్లానింగ్ కమిషన్ నుంచి శ్రీ ఆర్ కె పాటిల్ తొలగ వచ్చు శ్రీ పాటిల్ మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిపదవిని స్వీకరిస్తాడట (స్వ వి)

మున్సిపల్ కమిషనర్ల స్థానే అధ్యక్షులకు కార్యదర్శులను నియమించాలని సూచన

మదరాసు, జూన్ 22 కమిషనరు పదవిని రద్దుచేసి పురపాలకసంఘాధ్యక్షులకు సహాయం చేయటకు కార్యదర్శులను నియమించాలనే భావమును పలువురు నిన్న పురపాలక సంఘాధ్యక్షుల తృతీయ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ వెల్లడించారు రత్నసభాపతి మొదలియార్ కమిటీఛైర్మన్లను వెంటనే అమలుజరపాలని కూడా కోరారు

సభకు ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ టి కె రామా అధ్యక్షత వహించారు

పెల్లూరు మునిసిపలు చైర్మన్ శ్రీ ఎ కె సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ మన న్యాయకులు మంత్రులుకాగానే తాము పన్ను చెల్లించేవారమనే విషయాన్ని మరచిపోతున్నారనీ, మునిసిపాలిటీలకు సహాయం చేయాలనేసంగతినే మరచిపోతున్నారని అన్నారు మద్యనిషేధంవల్ల లీడవారికి లాభంవలేదని మంత్రులు గమనించాలి నీరా పేరుతో త్రాగుడునే వున్నారు మద్య నిషేధమును రద్దుచేసి ఆ ధనమును లీడవారికిగాను వినియోగిస్తే మంచిది మద్యనిషేధము విఫలమైందని ముఖ్యమంత్రిని నచ్చచెప్పటం కష్టం ప్రజలు ఆందోళనచేసే వారికి నచ్చచెప్పాలని శ్రీ సుబ్బారెడ్డిగారన్నారు

శ్రీ ఎ బి నాగేశ్వరరావు (రాజమండ్రి) — మునిసిపలు పరిపాలనకు సంబంధించినంతవరకు వైద్యులు పన్నులు చెల్లించేవారికి బాధ్యులు ప్రస్తుతపు చట్టంక్రింద వైద్యునగవుండటం నామర్దాపని అని నా అభిప్రాయం తగినట్లుగ సంస్కరించకపోతే రాజీనామా ఇవ్వటం మంచిది కమిషనర్లు వైద్యులకు కార్యదర్శులుగ వుండేటట్లు చేయాలని అన్నారు

డా॥ టి వి ఎస్ పలపతిరావుగారు మాటలాడుతూ ప్రాథమికవిద్

సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి

శ్రీ కే సి రెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 20 సాధారణంగా బాల్యావస్థలో కలిగే బాధల వల్ల సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ శీఘ్రంగా ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవలేకుండా వున్నదని ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కే సి రెడ్డి నేడు ప్రజాసభలో అన్నారు

ఫ్యాక్టరీ ఉత్పత్తి విషయమై ప్రస్తావిస్తూ మంత్రి యిలా కొనసాగించారు సింద్రీ ఫ్యాక్టరీవంటి బృహత్కాండమైన రసాయనిక ఫ్యాక్టరీలో యిట్టి బాధలు తప్పవు ఈ అవరోధాలను క్రమేపీ దాటుతున్నాము దేశానికి కావలసిన అమోనియమ్ సల్ఫేట్ అంశాలు ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతుంది ఇతర రసాయనిక ఎరువులను దేశంలో యితరత్రా ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వంవారు చర్యలు తీసుకొంటున్నారు వర్తమాన సంవత్సరంలో 2 లక్షల టన్నుల ఎరువును ఉత్పత్తిచేయ సింద్రీ ఫ్యాక్టరీ సంకల్పించింది ఈ రెండు లక్షల టన్నులను ఫ్యాక్టరీ ఆహార వ్యవసాయ శాఖకు అమ్మింది ఈ ఎరువును ఆహార వ్యవసాయశాఖ తమ కేంద్ర ఎరువుల నిధిలో వుంచుతుంది ఈ విధంగా ఫ్యాక్టరీనుంచి కొన్న ఎరువును, విదేశాలనుండి దిగుమతి అయిన ఎరువును ఏకవిధిలో సమీకరించి ఆహార వ్యవసాయశాఖ దాన్ని రాష్ట్రీయ ప్రభుత్వాలకు, ఎరువులు కావలసిన యితరులకు వారివారి అవసరాలనుబట్టి లాభంగాని, నష్టంగాని లేని ఏకవిధి ధరకు అమ్ముతుంది రాష్ట్రాల్లో ఎరువులను పంపకం చేసే విధి ఆయా రాష్ట్రీయ ప్రభుత్వాలపై వున్నది భారత దేశంలో ఎరువులధరలన్నవి 880 రూపాయలుగా నిర్ణయించ బడింది సింద్రీ ఫాక్టరీ వ్యవసాయ శాఖకు టన్నుకు 850 రూపాయల చొప్పున అమ్ముతున్నది దిగుమతి అయిన ఎరువులధర టన్నుకు 880 నుండి 400 టన్నులవరకు వున్నది"

258 కోట్ల టన్నుల ఆహారం దిగుమతి

1951-52 సం॥ లో భారతదేశం 258 కోట్ల 46 లక్షల రూపాయలు విలువచేసే ఆహారాన్ని దిగుమతి చేసుకొన్నది దీనిలో దిగుమతి చేసుకొన్న ఆహార ధాన్యాల విలువ 280 కోట్ల రూపాయలు" అని వాణిజ్యశాఖ ఉపమంత్రి ప్రజాసభలో నేడు ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ చెప్పారు "భారత దేశం ఆహార ధాన్యాలను ఎగుమతి చేయనప్పటికీ తేయాకు, సుగంధ ద్రవ్యాలు, జీడిపప్పు మున్నగు యితర ఆహారాలను 146 కోట్ల రూపాయల విలువచేసే వాటిని ఎగుమతి చేస్తున్నది 98 కోట్లు విలువచేసే సుగంధ ద్రవ్యాలు, 9 కోట్ల రూపాయలు విలువచేసే జీడిపప్పు భారతదేశం ఎగుమతి చేస్తున్నది భారతదేశం మొత్తం దిగుమతులలో ఆహార దిగుమతులు 100 కి 80 వంతులు 1951-52 సం॥ లో విదేశీయ వాణిజ్యంలో భారతదేశానికి 156 కోట్ల రూపాయలు పైగా అదనపు ప్రాదేయమయింది విశేషంగా ఆహార ధాన్యాలను, ప్రత్తిని, ఇతర ముఖ్య తుడిపదార్థాలను దిగుమతి చేసుకుంటూ వుండడంవల్ల యింత గొప్ప మొత్తంలోను నూపింది ఇకముందు ఆహారధాన్యాల మున్నగునవి యింతవిస్తారంగా దిగుమతి కావని ఆశించకచ్చును ఇదిగాక ప్రభుత్వంవారు తమ ఎగుమతి దిగుమతి విధానాన్ని అవసరములనుబట్టి మార్చుకొంటున్నారు అంగరాగాల దిగుమతిని విలాస వస్తువుల దిగుమతిని ప్రభుత్వంవారు నిరుత్సాహపరుస్తున్నారు పుగాకుతో తయారైన వస్తువులు కొయ్యసామగ్రి మున్నగునవి అంత ముఖ్యంకాని వస్తువులని భావించేటట్లయితే 1951 సం॥ లో డిసెంబర్నుమ్య 5 కోట్ల రూపాయలు విలువచేయు ఈ వస్తువులు దిగుమతి అయినవి" అని వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ డి పి కర్మార్కర్ కరు వివరించారు

మరొక ప్రతిపక్షం

న్యూఢిల్లీ జూన్ 20 పార్లమెంటులో 28 గురు సభ్యులతో ఒక ప్రతిపక్ష వర్గం ఏర్పడినట్లు నేడు ప్రకటింప బడింది ఈ వర్గంలో శ్రీ జయపాల్ సింగు, ఫ్రాంక్ ఆంథోనీ శ్రీ బి హెచ్ భాగ్రేకర్, ఏ ఇ టి బరో ఐ బి అమీన్ శ్రీ జి డి పోమాని, కెప్రీకుర్వాల్ రాజమాత మరికొంతమంది స్వతంత్రులు చేరారు చర్చకు వచ్చిన ప్రతి విషయం యోగ్యతా యోగ్యతలను విచారించి ఓటు చేస్తారు.

పార్లమెంటులో ప్రశ్నలు: ఇంగ్లీషు అనువాదం

న్యూఢిల్లీ, జూన్ 20 హిందీలో మంత్రులు ఇచ్చే జవాబులకూ చేసే ప్రసంగాలకూ కొన్నింటిని, మరుసటిరోజున ఇంగ్లీషులో సంగ్రహం అనువాదం ఇవ్వబడుతుందనీ దీనిని కొన్నాళ్ళు అమలు జరిపి చూడాలనీ స్పీకర్ నేడు పార్లమెంటులో ప్రకటించారు ముద్రాసు ముస్లింలీగ్ సభ్యుడు పోకర్ సాహెబ్ సూచనమీద ఇది జరిగింది

అయితే తిర్జుమా కోరికను మరీ ఎక్కువయితే దానిని అనుసరించటం సాధ్యంకాదని మవ్లాంకర్ మాచిచారు

కమ్యూనిస్టుల ధోరణి మారనంత వరకు పోలీస్ శాఖ ఖర్చు తగ్గదు

హైద్రాబాదు అసెంబ్లీలో హోం డిమాండుపై చర్చకు మంత్రి బిందూగారి సమాధానం

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

హైద్రాబాదు, జూన్ 21: రాష్ట్ర శాసనసభ నేడు హోంశాఖ తాలూకువద్దలు 4,48 03 250 రూపాయలు ఓటు చేసింది ఈ వద్దలమీద దర్శనందర్భంలో 20 దాకా కోత తీర్మానాలు వచ్చాయి గాని అందులో 12మాత్రమే ఓటుకు పెట్టబడి ఓడింపబడ్డాయి తక్కినవాటిని ఆయా సభ్యులు ఉపసంహరించుకొన్నారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేశపాండే ప్రభుత్వం కమ్యూనిస్టులు చేసున్నాచేస్తే తిరిగి తెలంగాణాలో ఉద్యమం ప్రారంభం కాగలదని తిన ప్రసంగంలో కొంత బెదిరింపుకు దిగారు కమ్యూనిస్టుల దగ్గరవున్న ఆయుధాలను ఇవ్వడానికిగూడా ఈయన కొన్ని షరతులు విధించారు ఖైదులోవున్న కమ్యూనిస్టుల బందరీ వదలండీ అప్పుడు ఆయుధాలుఇస్తాం అన్నదోరణిలో ఈయన ఉపన్యాసం సాగింది

కొమన్ భారం చెప్పకపోతే మీరు నడుముకోవాలట, అది ఎంతవరకు నిజంఅని ముఖ్యమంత్రి ఈ ప్రతిపక్ష వాక్యాన్ని ప్రశ్నించారు అదంతా పట్టి ఆబద్ధంఅని శ్రీ దేశపాండే సమాధానం ఇచ్చారు మేము ఎవరుచెప్పినమాటలూ విన వసరంలేదు భారతప్రజల ప్రభుత్వశక్తిలో మాకు విశ్వాసంవుంది అని ఈయన అన్నారు

కర్చుకు సమాధానంఇస్తూ హోం మంత్రి బిందూ, తెలంగాణాలో కమ్యూనిస్టులు ఆయుధాలు పుచ్చుకు తిరుగుతున్నంతకాలం పోలీసువ్యయం తగ్గదని ఖచ్చితంగా చెప్పారు ఒక ఆయుధాలు పుచ్చుకొని ఈశరణం మనుష్యులు పల్లెపట్లలో తిరుగుతూ వుండగా జాగరికత నెరిగిన ఏ ప్రభుత్వం కాంతిభద్రతలను కాపాడకుండా తనకు గల బాధ్యతలను విస్తరిస్తుంది అని ఆయన ప్రశ్నించారు పి డి ఎఫ్ నాయకుడు తన ఉపన్యాసంలో కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యపద్ధతులను అనుసరించగలరని, అట్లా అని వారు మాటకూడా ఇచ్చారని అన్నారు ముందు అజ్ఞాతవాసంలో వున్న తనమిత్రులచేత ఆయుధ సన్యాసం చేయించగల్గిన నాడు, ఈయన అన్న ఈమాటలమీద ఎవరికన్నా నమ్మకం కుదిరి పూనకకొనివుంటుంది అని శ్రీబిందు తీరకమైన ఎత్తుగడలకు సమాధానం చెప్పాలా ఈ అజ్ఞాతవాసంలో వున్న వ్యక్తులద్వద ఎన్నో ఆయుధాలు వున్నాయి ఇది క్షేమం కాదు ప్రభుత్వం ఇట్టి కమ్యూనిస్టు పార్టీమీద నిషేధాన్ని ఖే షరతుగా తొలగించింది మనం ధర్మంగా ప్రవర్తిస్తే వారు గూడా ధర్మంగా ప్రవర్తించగలరని భావించింది అయితే కమ్యూనిస్టులు అతమధర్మాన్ని ఎంతవరకు నెరవేర్చారు కి అని హోంమంత్రి ప్రశ్నించారు

హోంశాఖ పద్దులో పోలీసు ఖర్చునుబాగా తగ్గించాలంటూ ఎడి ఎఫ్ నాయకుడుగా దేశపాండే ఒక తీర్మానం గూడా తెచ్చారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈయన కమ్యూనిస్టుల తెలంగాణా రైతు పోరాటాన్ని గురించి, ఖైదులో వ్యక్తులను గురించి కొంత ఉపన్యాసం చేశారు 1946 నుంచి ఈ ఖర్చును పరిశీలిస్తే ఇప్పుడు పోలీసు ఖర్చు చాలా పెరిగి వుంది ఈఖర్చు ప్రమాణాన్ని 1947 లో అయిన ఖర్చుతో సమానం అయ్యేటట్లు చూడటం మంచిది పోలీసువారా సెక్షను, పోలీసు వైర్ లెస్ ఏర్పాట్లు పూర్తిగా తొలగించి వేయవచ్చు (ఈవైర్ లెస్ ఏర్పాట్లను దేశపాండే కమ్యూనిస్టు వ్యతిరేక చర్యగా వర్ణించారు) రైళ్ళ కాపలాకు అయ్యే ఖర్చును కేంద్రం భరిస్తేబాగుంటుంది అంటూ శ్రీ దేశ్ పాండే తన ప్రసంగాన్ని సాగించారు ఈయనగాల్ శ్రీ బి కృష్ణయ్య శ్రీ కె ఎల్ నరసింగ రావు, శ్రీ బి జి దేశముఖ్ శ్రీమతి ఆరుట్ల కమలాదేవి శ్రీ శ్రీనివాసరావు, శ్రీమతి శాంతాబాయి లాల్ పల్లికర్, శ్రీమతి సంగం లక్ష్మీబాయి, శ్రీ శ్రీనివాసరావు ఎక్ హోలికర్, శ్రీమతి రాజమణిదేవి ఈచర్చలో పాల్గొన్నారు

శ్రీబిందు చర్చకు సమాధానం ఇచ్చారు పోలీసు ఖర్చును కొంతవరకు తగ్గించామని, పరిస్థితులు బాగుపడితే ఇంకా తగ్గించగలమని ఆయన సభవారికి హామీ ఇచ్చారు అయితే పోలీసు ఖర్చు పెరగడానికి అనేక కారణాలు వున్నాయని అందులో కేంద్రంతో ఆర్థికంగా విలీనం కావడం హైద్రాబాదు సైన్యాన్ని రద్దుచేయడం పర్యవసానం మామూలు అజ్ఞాయిషీ క్రిందకు తీసుకురావడం, ఇవన్నీ కారణాలు గా ఆయన వివరించారు ఏ ప్రాంతంలోనైనా పోలీసుబలం అన్నది శాంతి భద్రతల రక్షణకోసం వుంటుంది ఆశాంతి భద్రతలకు ఉపద్రవం వాటిల్లకుండా వుండాలంటే ఎంత పోలీసు బలాన్ని వుంచాలో అంతే వుంచుతున్నాం దానికి పరిపోయింతే ఖర్చు పెడుతున్నాం అని ఆయన అన్నారు

హైద్రాబాదు పై పోలీసు చర్య ఖర్చు

ముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాదు జూన్, 21: హైద్రాబాదులో జరిగిన పోలీసు చర్యకైన ఖర్చునంతా భారత ప్రభుత్వం వారే భరించారు అని ముఖ్యమంత్రి శ్రీ బి రామకృష్ణారావు నేడు ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు అయితే ఈ ఖర్చు ఎంతో తనకు వివరంగా తెలియదన్నారు

భూసంస్కరణలకు కమ్యూనిస్టు పద్ధతులు

ఖమ్మంమెట్టు సభలో రామానందతీర్థ ఖండన

ఖమ్మంమెట్టు, జూన్ 19 తెలంగాణాలోని పోరాటాలలో ధూర్వాస్యమ్య సమస్యకొదుగదా ఏ సమస్యా పరిష్కారంకాదు ఈదేశంలో ఏ సమస్యా అయినాసరే శాసనబద్ధంగానే పరిష్కారం అవుతుంది హైద్రాబాదులో క్రమంగా ఈధూర్వాస్యమ్య విధానం శాసనబద్ధంగా ఏ విధంగా పరిష్కరింపబడేది మీరే చూస్తారు అని రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థా పేర్చుట ఉపన్యసించారు

ఈ ఉపన్యాసంలో స్వామి తీర్థా కమ్యూనిస్టుల యెత్తుగడలను తీవ్రంగా నిరసించారు తెలంగాణా పోరాటం లాంటి పోరాటాలను దేశంలో అన్నిచోట్ల ప్రారంభించాలని కమ్యూనిస్టులు పథకం వేసుకున్నారని, అందుకు వారి కలకత్తా తీర్మానమే తార్కాణం అని ఆయన చెప్పారు పాయుధపోరాటాల వల్ల ఏ దేశం సౌభాగ్యవంతంకాదు స్వాతంత్రం అందువల్ల దెబ్బతింటుంది ఇండియాకు ప్రపంచంలో గౌరవ ప్రతిష్టలు ఏర్పడాలి అంటే అందుకు కారణం ఏటంబాంబులు అవి వుండటం కాదు ఇండియాయొక్క నైతిక ప్రపత్తి, ఇండియాయొక్క నిర్దుష్ట విదేశాంగ విధానం యీ గౌరవాన్ని చేకూర్చాయి అని ఆయన అన్నారు

కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యం నమ్మకంగాని, విశ్వాసంగాని లేదని విరస్కారపెప్పే చేతుల్లో పడిపడడం తమ స్వంతదేశాన్ని గూర్చి అపప్రచారం చేయడం ఆయుధాలు పుచ్చుకొని దేశాన్ని నరమ్మత్తు చేస్తామని బయలుదేరడం తప్ప వీరికి ఇంకోపనిలేదని, ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం నమ్మకంలేని ఇట్టివారు ఈ ఎన్నికల్లో పాల్గొనడంలోవున్న సబబును విచారించవలసిందని స్వామిజీ సభికులవద్ద జనాన్ని కోరారు

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కొంతమంది సెహ్రూ చర్యాన్ని ఖండిచి చెప్పులు కుట్టించుకుంటామని ఉపన్యాసాలు దంచడం సంగతివిని, అట్టి వ్యక్తి ఖమ్మంవంటి పట్టణంలో వుండటమే సిగ్గుచేటు అని స్వామి తీర్థా అన్నారు ఈ సభకు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు అధ్యక్షుడివచ్చారు ఈయన, శ్రీ చాకర్లపి మీర్జాలు గూడా సభలో ఉపన్యసించారు సభాధ్యక్షుని వందనసమర్పణంతో సభ ముగిసింది

ఇజ్రేల్ సైనికుల వింతచర్య

కెరుసేలం జూన్ 21 17 రోజుల క్రిందట ఆరబ్ సైనిక శ్రేణి గుండా ఇజ్రేల్ సైనికులు హడాసా ఆసుపత్రికి ఔషధాలు ఆహారసామగ్రి మొదలైనవి చేరవేస్తుండగా, ఐక్యరాజ్య సమితి కమిషన్వారు ఆ సామగ్రిని సోదా చూసి అందులో 50 గాలన్ల డబ్బాఒకటి స్వాధీనపరుచుకున్నారు ఆ డబ్బాలో మందుగుండు సామానులాంటి నిషిద్ధవస్తువులేవా దాచారేమోనని వారి అనుమానం ఇవాళ ఆ డబ్బాను తెరచి చూడాలని కమిషన్వారు ఉద్దేశించారు కాని ఈలోగా కొంతమంది పాయుధులైన ఇజ్రేల్ మిలిటరీ పోలీసులు సబ్ మెషీన్ గన్లతో సహా కమిషన్ కార్యాలయంలో ప్రవేశించి, ఉద్యోగులు ఆ డబ్బాను తెరవకుండా చుట్టూ కాపలాగా నిలబడ్డారు ఈ సంఘటనకు ఇక్కడి ఉద్యోగులు అత్యంత ప్రాముఖ్యం ఇస్తున్నారు ఇజ్రేల్ సైనికుల ప్రవర్తన యుద్ధవిరమణ ఒడంబడికకు వ్యతిరిక్తంగా వుందనీ దీనివల్ల ఉత్తరోత్తరా చాలాతీవ్రమైన పరిణామాలు రాగలవనీ కమిషన్ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు

కొత్వాల్ బావడిలో ఇవాళ నిలువాయ్ మరీ ముగ్గురు తేలుబొంకలను పోలీసులు అరెస్టుచేశారు ఈ నిలువాయ్ ఇదివరకు మరోకేసులో పట్టుబడి తప్పించుకు పోయినవాడని పోలీసులు మరోకేసు అరోపించారు.

'ప్రభుత్వం ఏస్థితినైనా ఎదుర్కోగలదు'

ధాన్యం పుష్కలంగా వున్నదని ఆహారమంత్రి ప్రసంగం

మద్రాసు, జూన్ 22 ప్రభుత్వం వద్ద పుష్కలంగా ధాన్యపు నిల్వలు ఉన్నవనీ ఎట్టపరిస్థితినైనా ప్రభుత్వం ఎదుర్కోగలదనీ, పేదవారికి ఈ కంట్రోలు రద్దు మహోపకారమేగాని అనర్థం గాదని మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖామంత్రి సి సుబ్రహ్మణ్యం గారు నిన్నరాత్రి మద్రాసు ఆలిఇండియా రేడియోలో మాట్లాడుతూ చెప్పారు

సి సుబ్రహ్మణ్యంగారు ఇల్లా చెప్పారు —"జూన్ 6 వ తేదీన కంట్రోలు రద్దును ముఖ్యమంత్రి ప్రకటించారు ఈ కంట్రోళ్ళవల్ల అనీతి పెరిగి అందరికీ ఆటంకమైనందువల్ల ఇవి తొలగించబడినవి ఆహారధాన్యాల రవాణాకు రాష్ట్రం ఆటంకాలు లేనిదిగా విధించబడింది అయితే, పశ్చిమ గోదావరి, కృష్ణానుంచి రెండో మండలంలోని ఇతరజిల్లాలకు రవాణా కష్టమైందువల్ల నుంటూరు నెలూరు, తూ॥ గోదావరి, ప॥ గోదావరి, కృష్ణామండలాల్లో మొదటఉన్న రవాణా నిషేధం తొలగించవలసివచ్చింది గోగుమ సంపకం అమ్మకానికి ఎట్టి ఆటంకమూ లేదు మైలోమాత్రం కొన్ని ధరలకు లోబడి అమ్మాలి గోధుమ, మైలో ఎంతపడితే అంత కొనుక్కోవచ్చు"

"ప్రభుత్వంవద్ద బియ్యం, ధాన్యం, మైలో నిల్వలు దండిగా ఉన్నాయి లక్షలటన్నుల బియ్యం, 50 వేల టన్నుల గోధుమ, 70 వేల టన్నుల మైలో ఉన్నది ధారళంగా ఆహారధాన్యాలు దొరికేటందుకు చాకధరదుకాణాలద్వారా ప్రభుత్వం ప్రజలు ఆహారధాన్యాలు సరఫరాచేస్తుంది 8 మూడు నెలలవరకు ఇల్లా చేసే నిల్వలు ఉన్నాయి సంఘవిద్రోహశక్తులు దండెత్తితే ప్రభుత్వం వాటినెత్తి అణచివెయ్యగలదు"

"ఈ పక్షం రోజుల్లో జిల్లాలనుంచి నుంచి ఉత్సాహకరమైన వినోదికలు వచ్చినవి అన్ని కేంద్రాలనుంచి బియ్యం ధరలు పడిపోయిన వార్తలు వచ్చినవి సమానంగా బియ్యందొరుకుతోంది భారత ఎక్కడా కనిపించడం లేదు ఈ ప్రణాళిక ప్రథమ ఫలితాలు చాలా తృప్తికరంగా ఉన్నది ధరలు త్వరలోనే తగ్గుటబడగలవు"

రైతులు వర్తకులు, ప్రజలు ఈ కంట్రోలు రద్దు వ్యవహారం జయప్రదమయ్యేటట్లు నిర్వహించాలి

ఢిల్లీ కాబూల్ విమాన సర్వీసుకు ఆటంకం

ఆఫ్ఘన్ విమర్శ

మాంట్రియల్, జూన్ 21: ఇండియా - కాబూల్ విమాన సర్వీసుకు పాకిస్థాన్ ఆటంకం కలిగించటం ఆఫ్ఘనిస్థాన్‌మీద దిగ్బంధనం ప్రయోగించటమే నని ఆఫ్ఘన్ ప్రభుత్వం అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థకు కడపటిసారి సందేశంలో తెలియజేసింది

పాకిస్థాన్ చెప్పటం మటుకు కొండజాతి ప్రజలు కాశ్మీర్ సమస్యమీద ఇండియామీద పగ పట్టారనీ, అందువల్ల విమానాలమీద కాల్పులు జరుపుతారనీ వాదిస్తున్నది

ఇండియా, పాకిస్థాన్‌ల హైకమిషనర్లు నేడీవిషయమై సంప్రదింపులు జరపవలసి వున్నది

ఆఫ్ఘన్ రాయబారి ఖండన

న్యూఢిల్లీ, జూన్ 21 "పశ్చిమ పాకిస్థాన్‌మీదవెళ్లే విమానాలకు ప్రమాదం ఉన్నదని పాకిస్థాన్ చెపుతున్నదాని కన్నా విపరీతమయిన అంశం మరొకటి లేదు పరాన్‌లు ఇతరదేశాల విమానాలు తమ దేశంమీద ఎగిరితే పహించలేని అనాగరికులుకారు అక్కడ ప్రమాదమున్నదంటే దురాక్రమణదారులుగా భావించబడుతున్న పాకిస్థానీ వైమానికులేం' అని ఆఫ్ఘన్ రాయబారి డా॥ నజీబుల్లా నిన్న రాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు

ఆకాండప్రాంతంపై విమాన ప్రయాణాలను బ్రిటిష్‌వాళ్లుకూడా నిషేధించారన్న పాకును పాకిస్థాన్ ఉదహరించటం హాస్యాస్పదం అప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు పూర్తిగా మారిపోయినవి పశ్చానిస్థాన్ ప్రజలతరఫున మాట్లాడటానికి కానీ, ఆఫ్ఘనిస్థానుకు తూర్పు, దక్షిణదిక్కుల్లో దిగ్బంధనం లేదు అనటానికికానీ పాకిస్థానుకు హక్కులేదు పాకిస్థాన్ అనుదినము పశానీల మీద విమానాలలో బాంబులు కురిపిస్తూ ఖరంగులను కాలుస్తున్నది పశాన్ లక్రోధం పాకిస్థాన్ వైమానికులమీద నే కాని హిందువులమీద కాదు ఈనాటికీ అక్కడ ఎంతోమంది హిందువులు ముస్లిములతోకలిసి వారి కష్టసుఖాలను పంచుకుంటూ జీవిస్తున్నారు" అని ఆయన వివరించారు

జయప్రకాశ్ దీక్ష

పూనా జూన్ 21 సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిర నదీతీరు జూన్ 23 తేదీ సోమవారంనాడు ప్రారంభమవుతుంది శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోగ్యం సంతృప్తికరంగా వున్నదనీ, కొన్నాళ్లనుండి ఆయన పథ్యంమీద వున్నాడని వైద్యులు అన్నారు వైద్యుల పలహారనమరించి శ్రీ జయప్రకాశ్ తన 21 రోజుల ఉపవాసాన్ని నాయనా చేశారని పాఠకులకు తెలిపి వున్నది

'ఆంధ్రరాష్ట్రానికి రాయలసీమ వ్యతిరేకం కాదు'

ఆంధ్రప్రాంత పురపాలక సంఘాధ్యక్షుల సన్మానసభలో ప్రముఖుల ప్రసంగాలు

మదరాసు, జూన్ 22 కృతీయ వార్షిక సమావేశం సందర్భమున నగరంలోవున్న ఆంధ్ర ప్రాంతి పుర పాలక సంఘాధ్యక్షుల గౌరవార్థం నిన్న పాయంత్రం మదరాసు ఆంధ్ర జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు డా॥ కే విశ్వామిగారు విక్టోరియా పబ్లిక్ హాలు వద్ద అల్పాహారవిందు ఇచ్చారు

ఈసందర్భమున స్థానిక పాలన మంత్రి శ్రీ నాయకంటి శేషకరరెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెసు భాషా ప్రయుక్త రాష్ట్ర విధి జనూ త్రానికి కట్టుబడి వుందనీ త్వరలో నే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారనీ అన్నారు

అనంతపురం మునిసిపల్ చైర్మన్ శ్రీ పట్నూరిరామాచార్యులుగారు మాట్లాడుతూ రాయలసీమ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానుకు వ్యతిరేకమని అనుకోకూడదనీ మదరాసును ప్రత్యేకంగా కమిషనర్ రాష్ట్రం చేస్తే రాయలసీమకు అన్యాయం లేదన్నారు

డా॥ కే విశ్వామిగారు పురపాలక సంఘాధ్యక్షులకు ప్యాగతమిస్తూ మదరాసులో తెలుగువారి ప్రతిష్ఠ ఎల్లా వచ్చిందీ, తమిళ ప్రాబల్యం ఎల్లా వచ్చిందీ వివరించారు ఒకవారి నిర్వివాద ప్రాంతములతో రాష్ట్రం ఏర్పడిన తరువాత వివాద ప్రాంతములను పొందటం కల్లయని అన్నారు

శ్రీ ఆర్ సుబ్బయ్యశాయుడుగారు పెద్దపెద్ద సమస్యలను ప్రజాభిప్రాయాన్ని బట్టి పరిష్కరించటం మంచిదన్నారు

అనంతపురం చైర్మన్ పప్పూరు రామాచార్యులుగారు సన్మానమునకు కృతజ్ఞత తెలిపి రాష్ట్ర నిర్మాణము గూర్చి ఇల్లా చెప్పారు:

రాయలసీమవారు ఆంధ్ర రాష్ట్రమునకు విరోధముగ వున్నారని చాల ప్రచారము జరుగుతోంది వాస్తవానికి ఎన్నో సమావేశములు జరిపాము, ఆంధ్ర రాష్ట్రం కావాలని తీర్మానాలు చేశాం వానిని ఎవరూ చేర్చకపోవటలో నలుగురు టెలిగ్రాములు ఇస్తే వానిని ఉపయోగించుకుంటున్నారు మదరాసులో కూడిన ఆంధ్రరాష్ట్రం చక్కగ సంఘర్షణంగా వుంటుందని మా అభిప్రాయము మదరాసు చేరిన రాష్ట్రమే అవతరిస్తుందని రాయలసీమవారు అనుకుంటూవచ్చారు, మదరాసు లేని రాష్ట్రవిర్మాణం జరిగే పరిస్థితి ఏర్పడినప్పుడు రాయలసీమ అడ్డంగా వుంటేనుకోవక్కరలేదు రాయలసీమలో తెలుగుతప్ప మరోభాష లేదు కన్నడ పరిపాలనలోని ఏ 20 లేక 30 గ్రామాల్లోతప్ప అంతా తెలుగు దేశములో వుండవలసింది అవసరమైతే వానిని వారి మాతృభూమి ప్రాంతానికి ఇచ్చివేయవచ్చును అంగుపలన చిక్కు ఏమీ వుండదు వీరందరు మదరాసు వుంటేగాని రాష్ట్రమునకు సుఖంగా వుండరు కోస్తా జిల్లాలవారు రాయలసీమకు రాయలసీమవారు కోస్తా ప్రాంతానికి వెళ్లే అవసరం కల్పించినగాని ఉభయులమధ్య సంబంధానుబంధాలు ఎక్కువగావు ప్రస్తుతం రాయలసీమ కేటాయింపు మదరాసు సుఖ ప్రత్యేక రాష్ట్రంచేస్తే చాల బాగుంటుంది అందుకు రాయలసీమవారు తప్పక అంగీకరిస్తారు

స్థానికపాలన మంత్రి శ్రీ నాయకంటి శేషకరరెడ్డిగారు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణము గూర్చి చాల కాలంగా ఆందోళన జరుగుతోందనీ అది ఇటీవల మరికొంతం ఉగ్రతమైందనీ కొంతకాలం ఓపికపట్టితే అన్నీ సక్రమంగా జరిగిపోతాయని అన్నారు

భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సూత్రమును కాంగ్రెసు ఆమోదించి వుంది ఒకప్రాంతం గూర్చి యిదరు వివాదపడి ఎడవాదం చేసుకుంటే ప్రయోజనం వుండదు సక్రమముగా పరిపాలన జరుగుటకు వీలుగ విభజించుట మంచిది ఈ విషయమై పంతీల రెడ్డిగార్లతో మాట్లాడటంతీర్చించింది త్వరలోనే రాష్ట్రం ఏర్పడవచ్చని వారు సూచించారనీ శ్రీ శేషకరరెడ్డిగారన్నారు

విజయవాడ మునిసిపల్ చైర్మన్ డా॥ టి వి ఎస్ చలపతిరావుగారు పురపాలక సంఘాధ్యక్షులు తరఫున సన్మానించినందుకు కృతజ్ఞత తెలుపుతూ రాష్ట్ర నిర్మాణమునకు ఇంగ్లీషువారు పెట్టిన విషమ షరతులను జాతీయ నాయకులు విధిస్తున్నారనీ అన్నారు

మనఎంగతి మనవాళ్ళు బాగా తెలుసుకున్నారు రాష్ట్ర నిర్మాణమునకు అంగీకారము కావాలని అడిగిన కొద్దీ అంగీకారం దూరమై పోతోంది ఆంధ్రరాష్ట్ర నిర్మాణముగూర్చి ప్రతి మునిసిపాలిటీ తీర్మానించాలి కాని తీర్మానములు చేసే వున్నాయి ఇతర పార్టీలను వదిలివేసినా ప్రభుత్వంలో వున్న కాంగ్రెసుపార్టీ, ప్రజలంతా తన వెనుక కమ్యూనిస్టుపార్టీ నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రమును ఏర్పాటు చేయమని కోరాయికదా సెహ్రూ రాష్ట్రమును ఎందుకు నిర్మించకుడు అనులు కారణం అదికాదు ఏమి లో అగమ్యగోచరంగా వుందని శ్రీ చలపతిరావుగారు అన్నారు

సన్మానసభకు పలువురు ఆంధ్ర ప్రాంత పురపాలక సంఘాధ్యక్షులు విద్యామంత్రి డా॥ కుర్లవరపు వెంకటకృష్ణారావు ఆలిండియా రేడియో డైరెక్టరు శ్రీ ఎస్ ఎన్ మూర్తి ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షురాలు శ్రీమతి బి రాజేశ్వరమ్మగారు మొదలగ్గారు వందనములతో కార్యక్రమం ముగిసింది.

కారల్ మార్క్స్ సాంఘిక సూత్రాలు

నెరవేరేవి కావని

డా॥ లోహియా విమర్శ

ఆనంద్ జూన్ 21 సోషలిస్టు నాయకుడయిన డా॥ రామ్‌మనోహర్ లోహియాగారు నేడు గుజరాత్ సోషలిస్టుపార్టీ సమావేశంలో దీర్ఘోపన్యాసం చేస్తూ మార్క్స్ సాంఘిక సూత్రాలను ఖండించారు డెమాక్రాటిక్ సోషలిజమ్ సిద్ధాంతాలను ఉత్కర్షించారు సాంఘిక పరిస్థితులను రాజకీయ పరిస్థితులను సమం చేసి జనసామాన్యానికి సాంఘిక న్యాయం కలగజేయడమే సోషలిజమ్ ఆశయమని చెప్పుతూ డా॥ లోహియాగారు ఇలా అన్నారు "కార్మికులు సంఘటితం కావడంవల్ల పెంచబడిదారీ వ్యవస్థ తిన్నదాను బాగా కుంచించి కొంటుంది కార్ల్ మార్క్స్ సిద్ధాంతము యొక్క కార్యరూపం దాల్చలేదు ఇకముందు తాల్చబోదు ప్రపంచమువందలి అన్ని భాగాల్లోను పెట్టుబడిదారీ వ్యవస్థను సాగించే పనులు జరుగుతున్నవి ప్రజలకోరకు ప్రజలే స్వయంగా పరిపాలన సాగించే మార్క్స్ ఆశయము ఆచరణయోగ్యమైనది కాదు నెరవేరేదికాదు అధికారవికేంద్రీకరణ వల్లనే సంఘంలో అందరికీ సమానత్వం యేర్పడే వ్యవస్థ, సౌభాగ్యం అందరికీ సమంగా పంపకమయ్యే వ్యవస్థ సంఘం సంఘం కొరకు పరిపాలన నెరపే వ్యవస్థ ఏర్పడుతుంది ఇట్టి సంఘంలో జనసామాన్యం పోలీసు వ్యవస్థా లాభాలను తెలుసుకొన్నప్పుడు అతి చిన్న గ్రామము లేక జిల్లా నీలైనంత ఎక్కువగా అధికారం సంపాయించి తన్నుదాను పరిపాలించుకుంటేనే అవకాశం పుట్టుతుంది భారత రిపబ్లికు అధ్యక్ష పదవిని ఒక హరిజన బాలిక ఆక్రమించాలనే గాంధీమహాత్ముని ఆశయము, నెరవేరేది ఈ విధంగానే ఇప్పుడు ఢిల్లీలో శింద్రీకృతమై వున్న అధికారం గ్రామాలకు జిల్లాలకు సంక్రమిస్తుంది భారతీయులు అంతర్జాతీయ దృక్ప

పెండరు నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడతాలూకా కపుతరం పంచాయితీ బోర్డుకు కావలసిన గ్రావెల్ సీలు కప్పు బోర్డును సప్లయి చేయుటకు వి 30 & 52 తేదీలోగా సీల్డు పెండర్లు కోరబడుచున్నవి. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఎప్పుడైనను తెలుసుకొనవచ్చును.

(సం) పి. బసవపున్నయ్య,
20 & 52 ఎగ్జిక్యూటివు ఆఫీసరు
కపుతరం

భవాని ట్యుటోరియల్ కాలేజి

30/890, విజయవాడ 2

ప్రారంభము 25—6—1952

ఆంధ్ర మి కాం ఇంటరు మెట్రిక్ (జూనియర్ సీనియర్) ఎస్ ఎస్ ఎల్ సి హిందీ—గవర్నమెంటు పరీక్షలకు, ప్రైవేటు పాఠశాలలలో పనిచేయుచున్నవారికు ఉపాధ్యాయులచేత తర్ఫీదు ఇవ్వబడును. కోచింగు క్లాసులు కూడ ఇవ్వబడును. వివరములకు 4 అణాల స్టాంపుతో వ్రాయవలెను.

కె ఎస్ మూర్తి, కరెస్పాండెంటు

రేడియో

జూన్ 24 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7 30 మద్రాసువలె 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వా॥ మ॥ 1 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 నుంచి 2-30 వరకు మద్రాసు బి) వలె 4 నుంచి 4-30 వరకు (రి)

సా॥ 5-30 అవసరాల సత్యవతి 5-50 చదలవాడ సుబ్బయ్య వయొలిన్ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 'తూడ్ ఉల్ ఫితర్' ప్రసంగము-ముహమ్మద్ హుసయిన్ సాహెబ్ 6-30 గ్రామస్థుల కార్యక్రమము మరో ప్రపంచం గేయం రచన - శ్రీ శ్రీ విశేషాలేమిటి? కబుర్లు వ్యవసాయ గోష్ఠి రచన, నిర్వహణ పిడికిటి వెంకటేశ్వరరావు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము. గోష్ఠి గానము 7-30 సంగీత శిక్షణ 7-45 'కృషకుమారి చరిత్రాత్మకనాటిక రచన - 'కాండిన్య 8 అవసరాల సత్యవతి 8-30 చదలవాడ సుబ్బయ్య వయొలిన్ 9 ఆంగ్లమున వా॥ 9 15 పత్రికలు-విధానము ప్రసంగము-కె రామకోటీశ్వరరావు 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-15 తమిళమున వా॥ 7-40 తిరువాడి ఎస్ కృష్ణమూర్తి 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 ఎల్ సాంబశివన్ 1 సుహితోమండలి 1 30 (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 (రి) 2 తమిళమున వా॥ 2-10 హిందీ పాఠము (తమిళము) 2-30 నుంచి 2-45 వరకు లలితా వెంకట్రామ్ - వీణ, గానము 4 మద్రాసు (బి) వలె 4 30 నుంచి వరకు పాశ్చాత్య సంగీతము (రి)

సా॥ 5-30 రెండవ క్రికెట్ టెస్టు పోటీ - రనింగ్ కామెంటరీ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వా॥ (ఆంగ్లమున) 6 20 వడక్కంచేరి ఎస్ ఎస్ మణిభాగవతర్ 7 'తూడ్ ఉల్ ఫితర్' ప్రసంగము 7-15 తమిళమున వా॥ 7-30 ఎస్ జి కిట్టప్ప ప్రసంగము 7-45 మద్రాసు (బి) వలె 8-20 రెండవ క్రికెట్ టెస్టుపోటీ - రనింగ్ కామెంటరీ 9-10 కుంభకోణం రాజమాణిక్యం పిళ్లై - వయొలిన్ 9-15 హిందీ పాఠము 9-30 మద్రాసు (బి) వలె 10-15 రెండవ క్రికెట్ టెస్టుపోటీ-రనింగ్ కామెంటరీ 11-15 ముగింపు

మద్రాసు బి

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఎ ఆర్ సుందరం 7 40 నుంచి 8-15 వరకు మద్రాసు (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమము 12-30 మద్రాసు (ఎ) వలె 1 (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 (రి) 1-50 తెలుగున వా॥ 2 సారంగి - నిలయ విద్వాంసుడు 2-10 హిందీ పాఠము 2-30 నుంచి 2-45 వరకు మద్రాసు (ఎ) వలె 4 జానపద్యగేయిడ్ 4-30 నుంచి వరకు మద్రాసు (ఎ) వలె

సా॥ 5 30 పుదుక్కోట కె కుళందై - వయొలిన్ 6 ఆంగ్లమున వా॥ 6-10 మద్రాసు (ఎ) వలె 6 30 (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము మరో ప్రపంచం గేయం రచన-శ్రీ శ్రీ విశేషాలేమిటి? కబుర్లు వ్యవసాయ గోష్ఠి రచన, నిర్వహణ-పిడికిటి వెంకటేశ్వరరావు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమము గోష్ఠిదానము 7-30 నుంచి జగ్గారావు ప్రసంగము-కె శ్రీనివాస శిరోమణి 7-45 చిదంబరం ఎస్ జయరామన్ వెళ్ళి 8 ఆంగ్లమున వా॥ 8-15 తమిళ నాటిక 8-30 వి రాజాఅయ్యర్ 10 వాద్యసంగీతము (రి) 10-30 ముగింపు

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 బాబులు కృష్ణమూర్తి 7 45 'తూడ్ ఉల్ ఫితర్' కార్యక్రమం 8 ఆంగ్లమున వార్తలు 8-15 ఫాతానం ఘటోపాధ్యాయ 8-35 సితార్-అహమ్మద్ ఖాన్ 8 35 ముంతాజ్ అహ్మద్ 8-45 తార్ కిహుసాయ్ భోలాఖాన్ సాహెబ్ (రి) 9 నుంచి 9-15 వరకు ఉర్దూలో వార్తలు

మ॥ 12-30 (రి) 12 50 మహారాష్ట్రమున వార్తలు 1 (రి) 1-10 (రి) 1 30 ఆంగ్లమున వార్తలు 1-40 (రి) 1-50 నుంచి 2 వరకు తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-15 ముంతాజ్ అహ్మద్ 6 25 సితార్-అహ్మద్ ఖాన్ 6-35 ఫాతానా ఘటోపాధ్యాయ 6 45 గ్రామసీమ 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వార్తలు 8-15 పుస్తకసమీక్ష ఎల్ వి సుబ్రహ్మణ్యం 8-30 'తూడ్ ఉల్ ఫితర్' కార్యక్రమం 9 ఆంగ్లము నవార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 చావలి కృష్ణమూర్తి 10-15 ముగింపు

హిందూపురంనకు నూతన పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు

హిందూపురం, జూన్ 18 ఇచట ఇంతవరకు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరుగానుండిన శ్రీ జీవరత్నప్రభాకరంగారు గత సోమవారం పనినుండి రిటైరుఅయినారు వారిస్థానే శ్రీ అబ్దుల్ ఖుద్దూస్ సాహెబ్ గారు చార్జిపుచ్చుకొన్నారు వీరుధర్మయుల గౌరవార్థం హిందూపురం పురప్రముఖులు ఒక తేనీటి విందు తీసికొన్నారు. (స్వ వి)

క్రీడారంగం

రెండవటెస్టు మొదటి ఇన్నింగ్సులో ఇంగ్లండుకు 537 పరుగులు

లండన్, జూన్ 21 ఇండియా-ఇంగ్లండుల మధ్య జరుగుతున్న రెండవ టెస్టు క్రికెట్‌లో నేడు జరిగిన మూడవరోజు ఆటలో ఇంగ్లండు జట్టు మొదటి ఇన్నింగ్సులో 537 పరుగులను సంపాదించినది. ఇండియా జట్టు రెండవ ఇన్నింగ్సును ప్రారంభించి 3 వికెట్లకు 187 పరుగులను చేసింది. భారతీయ క్రికెట్ యోధుడు మంకడ్ బాలింగులో నేకాక బాటింగులోకూడ విశేష ప్రతిభను చూపుతున్నాడు. మొదటి ఇన్నింగ్సులో 73 పరుగులను చేసిన మంకడ్, రెండవఇన్నింగ్సులో 86 పరుగులు చేసి ఇంకా ఆడుతునే ఉన్నాడు.

ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సులో 5 వికెట్లను మంకడ్ తీసుకున్నాడు. నేటి ఆట వాతావరణమ్ముకునివచ్చి వెలుగుపోయి నందువల్ల ముగింపు వేళకు కొంచెం ముందుగానే నిలిపివేయబడ్డది.

ఇంగ్లండు జట్టు నిన్న 5 వికెట్లకు పయానికి 292 పరుగులను చేసినది. ఈ వేళ ఆ జట్టును కొద్దిలోనే అవుట్ చేయాలనుకున్న ఇండియా ఆశలను ఇంగ్లీషు ఆటగాళ్లు ఇవాన్ గ్రేగ్రీలు భగ్నంచేశారు.

ఇంగ్లండు జట్టు మొదటిఇన్నింగ్సు హట్టన్ 150, సింప్సన్ 58, మే 74, కౌడ్రే 6, గ్రేగ్రీ, 78, వాట్కిన్స్ 104, కెంకిన్స్ 31, లేకర్ (అవుటు కాలేదు) 21, టెస్టర్ 9, ట్రూమన్ 17, ఎక్స్‌ట్రాలు 13 మొత్తం 537

హట్టన్, కౌడ్రేలను హజారే, సిల్వన్ మే, వాట్కిన్స్ కెంకిన్స్ టెస్టర్‌లను మంకడ్, గ్రేగ్రీ, ఇవాన్స్, ట్రూమన్‌లను గులాం అహ్మద్ అవుటు చేశారు.

ఇండియా మొదటి ఇన్నింగ్సు 235 రెండవ ఇన్నింగ్సు హాక్స్ మంకడ్ (అవుటు కాలేదు) 86, రాయ్ 0, అధికారి 16, హజారే (అవుటు కాలేదు) 24, ఎక్స్‌ట్రాలు 11, మొత్తం 3 వికెట్లకు 187 రాయ్‌నిటెస్టర్, అధికారిని ట్రూమన్ అవుటు చేశారు.

ఎం యు సి ఫుట్‌బాల్

మద్రాసు, జూన్ 21 ఎం, యు సి క్లబ్ వార్షికోత్సవ ఫుట్ బాల్ టూర్నమెంటులో ఈ వేళ జేరాదూన్ గూర్ఖా రైఫిల్స్ రెజిమెంట్ జట్టు మైలాపూర్ యునైటెడ్ క్లబ్బును ఓడించి (8-0), క్వార్టర్ ఫైనల్సులో ప్రవేశించింది. లాల్ బహదూర్ ధాపా, ఫూరజ్ బహదూర్, రబీలాల్ రామాలు మూడుగోలులనూ చేశారు.

ఎం సి సి హాకీ

ఎం సి సి హాకీ టూర్నమెంటులో వచ్చిన రెండు 'బైలలో ఈ వేళ మద్రాసు యునైటెడ్ క్లబ్ చేపాక్ బాండరర్స్‌నూ (1-0), సిటీ పోలీస్ క్లబ్ జట్టు వై ఎం సి ఏ జట్టునూ (8 1), ఓడించినది. యునైటెడ్ క్లబ్ కిందటి టూర్నమెంటులో మొదటి స్థానాన్ని సంపాదించి ఉన్నది.

మైసూర్ గోల్డ్‌కప్ హాకీ

బెంగుళూరు, జూన్ 21 మైసూర్ మహారాజా గోల్డు కప్ హాకీ టూర్నమెంటు నేడిక్కడ ప్రారంభమయింది. కప్ హోల్డర్లయిన మద్రాసు ఇండియన్ బంకా జట్టును ఓడించింది (4 1)

హైదరాబాద్ కాలేజీలలో స్పోర్ట్స్‌మన్ స్థానాల రద్దు

హైదరాబాద్, జూన్ 21 హైదరాబాద్ వృత్తి విద్యా కళాశాలల్లో క్రీడా నిపుణులకోసం 5% సీట్లను ప్రత్యేకించే నియమాన్ని ఉస్మానియా యూనివర్శిటీ రద్దుచేసింది. ఆ కళాశాలల్లో ప్రవేశించటానికి ముందు చదివిన పాఠశాలల్లో మొదటి తరగతి స్పోర్ట్స్ జట్టులలో ఉన్న విద్యార్థులకోసం కళాశాల సీట్లలో 5% ఇంతవరకూ ప్రత్యేకించబడి ఉండేది. (స్వ వి)

సైకిల్‌మీద ప్రపంచ పర్యటన

లండన్, జూన్ 21 18 సెలలలో 12 వేల మైళ్ళను సైకిల్ తొక్కి కలకత్తా యువకుడు ఆర్ దత్తా (26 సం) ఈమధ్య సేలమ్ చేరుకున్నాడు. ఇతడు ఇండియానుంచి పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్ పర్షియా, ఇరాక్ సిరియా, లెబనాన్ ఈజిప్టు ఇటలీ స్విట్జర్లాండ్, ఫ్రాన్స్‌ల మీదుగా ఇంగ్లండ్ చేరుకున్నాడు.

ఇండియానుంచి ఇచ్చటకు ఇక్కడకు సైకిల్‌మీద వచ్చిన భారతీయుల్లో దత్తా రెండవ వాడు. హైదరాబాద్ వాస్తవ్యుడు తుర్పై నరసింహం కిందటి ఏప్రిల్ లోనే ఇక్కడికి వచ్చాడు. నరసింహం యిప్పుడు కెనడాలో పర్యటిస్తున్నాడు.

దత్తా ఇంటిదగ్గరనుంచి 200 రూపాయలతో బయలుదేరాడు. మద్రాస్‌లో 190 రూపాయలను సంపాదించాడు. పనగుట్ట రోజుకి 75 మైళ్లిచొప్పున సైకిల్ తొక్కుతున్నాడు. ఆలెగ్జాండ్రియానుంచి నేపుల్సుకు స్టీమరులో జాటాడు. లండన్ చేరేటప్పటికి కొద్ది రూపాయలు మాత్రమే ఉన్నవి.

ఇతడు కొన్నాళ్ళు ఇక్కడ గడిపి అతియవాత్ మూర్తి వ్యవహారాలను విచారించగా ఇండియా వెళ్ళాలను కుంటున్నాడు. (స్వ వి)

శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

తాలూకా అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, జూన్ 17 శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు పంథు కార్యనిర్వాహక వర్గము జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కోటగిరి సీతారామస్వామి గారి అధ్యక్షతను 16 వ తేదీన ఇచ్చటి రిజిస్ట్రారు బంగళాలో సమావేశమై మదరాసు ప్రభుత్వం ప్రజావాంఛకు వైన అహారధాన్యాల సేకరణ, పంపిణీ విధానాలను రద్దుచేసినందుకు మదరాసు ప్రభుత్వాన్ని శ్రీ రాజాజీని అభినందిస్తూ తీర్మానించారు. శ్రీకాకుళం జిల్లాలో గత రెండు సంవత్సరములుగా ఏవిధమైన నీటిపారుదల ప్రాజెక్టులనుఅనుసరించకపోవుటను విరసిస్తూ యిక పైనా వెంటనే సవర్ణ ముఖ్యమంత్రి సుబ్రహ్మణ్యం, బాహుద, వంశధారవదుల ప్రాజెక్టులను అమలుజర్పించి ప్రజలను దారిద్ర్యవిముక్తులుగా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ వి వి గిరిగార్ని కార్యవర్గములో కో ఆప్టు చేసుకొనుటకు తీర్మానించారు.

నూతుల పబ్లిక్ ధనమును వసూలు చేయు గడువును 1953 జూన్ నెల ఖరు వరకు పొడిగించాలని, ఒక్కలి తాలూకా పూర్ణశాఖపురం, వరసింగపల్లి హరిజనవాడలలో మంచినీటి బావుల మరమ్మతులను చేయించవలసినదిగా జిల్లాకలెక్టరుగార్ని కోరుచును చెక్కలితాలూకా కొమరుపలాశర్తూరు గ్రామంలోని జిల్లాబోర్డు మంచినీటి బావిని మరమ్మతు వెంటనే చేయించవలసినదిగా జిల్లాబోర్డు ప్రెసిడెంటు గార్ని కోరుచునూతీర్మానించారు.

పారిపట్టంపార్లమెంటరీనియోజకవర్గమునకు, చెక్కలి కేంద్రంగాచేస్తూ శ్రీ వి ఎం రెడ్డిగారియాజమాన్యమున వుంచుటకు నిశ్చయించారు. పారిపట్టం పల్లి రిజర్వాయర్ స్కీమును 6 నెలల వరకు కొనసాగించి ఆపివేయుట అవ్యాయమని వెంటనే పనిప్రారంభించాలని ప్రభుత్వాన్ని అర్థించాలి చెల్లం, గోసువారధరణ విపరీతంగా పడిపోయి ఉత్పత్తిదార్లకు గిట్టుబాటు లేనందున నిలకడయైనధర నిర్ణయించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ బాధితులకు యీ జిల్లాలోని వారికి మంజూరైన భూములకు పట్టాలు యిప్పించుట, మిగిలిన రాజకీయ బాధితులకు భూములు మంజూరు చేయుటకు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

తక్కావిలుణాలు యింకాకొచ్చువిగా యివ్వాలని, చీపురుపల్లి తాలూకాలో డెవలప్‌మెంటు స్కీము అమలు జరపాలని అర్థించారు.

ఈ దినపట్టణతాలూకా అడహాక్ కమిటీలకు అధ్యక్షులుగా నిర్ణయించబడినది.

పాలకొండ పట్టమునకు కె సత్యనారాయణగారు శ్రీకాకుళం-పట్టమునకు జి కుమారస్వామిగారు పార్వతీపురం పట్టమునకు ఎ జగన్నాథరావుగారు పర్సన్నపేట పట్టమునకు పుణ్ణ రైతాగిగారు ఇచ్ఛాపురం పట్టమునకు పి వెంకట్రమణ పాలకొండ పట్టమునకు జజాపి పాబురుద్దీన్ పాలకొండతాలూకా పి ఎస్ అప్పారావుగారు చీపురుపల్లి తాలూకా ఎ జగన్నాథంగారు.

కదిరి తాలూకా కాంగ్రెసు

నూతన కార్యవర్గం ఎన్నిక

కదిరి జూన్ 19 ఈ తాలూకా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశం, యీ 15వ తేదీన జిల్లా కాంగ్రెసుసంఘ ఉపాధ్యక్షుడును జి బయారెడ్డిగారి అధ్యక్షతన నూతన కార్యనిర్వాహక వర్గమునకు అధ్యక్షుడు జి బయారెడ్డి ఉపాధ్యక్షుడు బి ఈశ్వరరెడ్డి కార్యదర్శులు ఎ వి రమణప్ప ఎ సి వెంకటరెడ్డి, కోశాధికారి కె నారాయణరెడ్డి మిగతా సభ్యులు పి ఆదిమూర్తి యస్ శ్యామమూర్తి, పి వెంకట సుబ్బారావు యస్ వెంకటరెడ్డి డి కృష్ణారావు ఎ భద్రాచలం జి నారాయణరెట్టి పి వెంకటరామన్న టి ఓబులరెడ్డి సి చిన్నప్ప ఎ రాధాకృష్ణయ్య తాయి రామయ్య బి నారాయణరావు గారలను ఎన్నుకొన్నారు.

వాన్‌గెలరెడ్ ఉద్యోగస్తులకు కలిగించిన ప్రత్యేక సౌకర్యములను, కోఆపరేటివు డిపార్టుమెంటు ఉద్యోగస్తులకు కూడ వసతులు కలిగించ వలెనని (2) కదిరి తాలూకాలో యింతవరకు ప్రభుత్వమువారు వడుపబడు కరువు నివారణ పనులు, గంజికేంద్రములు పంట ఖరామని అయ్యేవరకు నడుపవలెనని ప్రభుత్వము వారిని అర్థించుమా సభలో తీర్మానించారు.

ప్రొద్దుటూరులో స్త్రీ ఆత్మహత్య

ప్రొద్దుటూరు జూన్ 18 15 సం॥ వయస్సుగల బాలకృష్ణమ్మ అను యువతి తనశరీరంమీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకుంది. దూరంనకి తెలిసి యిరుగు పొరుగువారు చేరి ఆమెను స్థానిక గవర్నమెంటు ఆస్పత్రికి తీసికొనివెళ్లారు. అక్కడకు తీసికొని వెళ్లిన ఒక గంట తరువాత మృతి నొందింది. ఆత్మహత్య కారణం తెలియదు. (స్వ వి)

కృష్ణాలో మద్యనిషేధ చట్ట ఉల్లంఘనలు

పర్చూరు ప్రదేశాలలో వట్టివగలే సారా బట్టీలు

(స్వకీయ విలేఖరి)

బందరు, జూన్ 17 కృష్ణాజిల్లా మద్యనిషేధ పరిపాలనసంఘ సమావేశము నిన్నటి రోజున చిలకలపూడిలోని కలక్టరు ఆఫీసులో జరిగినది. సంఘ అధ్యక్షులు, జిల్లా కలక్టరు అయిన శ్రీ కె శ్రీనివాసన్‌గారు అధ్యక్షతన వహించారు. అధికారులు, లెజిస్లేటరులు, తూర్పు పశ్చిమజిల్లా కోఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రారులు తూర్పు కృష్ణా కాంగ్రెసు పరిపాలనాధ్యక్షులు భక్తు హాజరైరి.

జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ ఆర్ సుబ్బారావు నాయుడు 1952 సం॥ము మొదటి మూడు నెలలలో మద్యనిషేధ నేరాలకు సంబంధించిన నివేదికను చదివారు. నివేదికలో యీ దిగువ విషయము లున్నవి. తూర్పుపోయిన నేరములను రూపుమాపుటకు అవసరమైనప్పుడల్లా దాడులు చేయబడుచున్నవి. బందరు తెనాలిపట్టణాల్లో రోడీలు చేయుచున్న పారావ్యాపారముల అరికట్టుటకూ స్పెషల్ పార్టీలు ఏర్పాటుచేయబడెను. ఇప్పుడు దంగపారాబట్టీలను పర్చూరప్రదేశాల్లో పట్టుపగలు కాస్తున్నారు. మద్యనిషేధ డిపార్టుమెంటువారు కనబడగానే పారిపోతున్నారు. కాని పొగ్యామైనంతవరకు వాళ్ళను పట్టుకొని కేసులు పెట్టుచున్నాము. ఇకను త్రాగినవారి విషయంలో డాక్టరులు పరీక్షారము చేయక, త్రాగినట్లు సర్టిఫికెట్లు నివ్వకపోవడంవల్ల వారిపై కేసులు తెచ్చుటకు వీలులేకపోతున్నది. ఈ మూడు మాసాలలో దొంగసారా కాయుట, దానికి సంబంధించిన, 841 కేసులు, దొంగతనంగా కల్లు గీసినందుకు 29 కేసులు, త్రాగుడుక్రింద 195 కేసులు, రైస్సులు లేకుండా సారా యాంచుకొనినందుకు 19 కేసులు పైలు చేయబడెను. కోర్టులవారు కొట్టివేయబడిన కేసులలో గ్రామోద్యోగులు ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకమగుటయే ముఖ్య కారణం. అట్టి వారిపై ఉన్నతాధికారులకు రిపోర్టులు చేయడమైనది.

తూర్పు, పశ్చిమకృష్ణా కోఆపరేటివుల డిప్యూటీ రిజిస్ట్రారులు గీతవృత్తి పోయినవారికి జీవనములు ఎటులకల్పించినది తెల్పుతూ తాటిచెట్లు చేయుటకూ అను సొసైటీలకు పెట్టబడి రైస్సు లిక్వయిడేషనియ అత్తిమూరు, పుల్లలూరు సొసైటీలు అధికారం దుర్వినియోగము చేయుట చే రైస్సు రద్దుచేయబడినదనియు, ముదు సేపల్లి సొసైటీ మాత్రమే తృప్తికరముగా పనిచేసినదనియు, దీనికి కారణము తూర్పు కృష్ణా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వై వెంకటేశ్వరరావుగారి శ్రద్ధయే యనియు తెలిపారు.

పశ్చిమ హాజరైన జాన్ ఆఫీషియల్సు కొన్ని విషయములపై ప్రశ్నించగా అధ్యక్షుడు పత్రికలు కోరిన సమాచారమును వచ్చే సమావేశంలో దొరుకుటకు పెట్టాలని ఎగ్జిక్యూటివు ఆఫీసర్లకు ఉత్తర్వు లిచ్చారు.

బర్మాలో ఒక గింజైనా అదనంగా లేదు

బర్మాప్రధాని కార్యదర్శి ప్రకటన

పొంబాయినుండి వెలువడిన వార్తాఖండన

మదరాసు, జూన్ 21 ఇండియాతో సహా వివిధ దేశాలతో లోగడ చేసుకున్న ఒప్పందములకు మించి అదనంగా పంపేందుకు బర్మావద్ద ఒక్క గింజకూడా లేదని బర్మా ప్రధానమంత్రి పార్లమెంటరీ సెక్రటరీ బర్మా వైద్య ప్రతినిధివర్గ నాయకుడు అయిన ఉక్విన్‌సా ఇవ్వాళ తెలియబర్చారు.

బర్మా సాలుకు తనకు ఎగిశే 40 లక్షల టన్నుల బియ్యములో సప్లయి చేయగలవని బియ్యం ఖరీదును బర్మా ఇవ్వవలసిన పెద్ద బాకీక్రింద ఇండియా సర్దుపాటు చేసుకోవచ్చని తాను చెప్పినట్లు ప్రచురింపబడిన వార్తను ఉపాఖండించారు.

గత సెప్టెంబరు 29-వ సంతకములైన భారత బర్మావర్తక ఒడంబడిక క్రింద బర్మా ఇండియా ప్రభుత్వానికి 3 లక్షల 50 వేల టన్నుల బియ్యమును ప్రభుత్వ భాగాకింద్రినూ, లక్షటన్నులన వర్తకం భాగాక్రింద సప్లయిచేయుటకు అంగీకరించివుంది. పదిలక్షల టన్నుల బియ్యం మిగులును, విడుదల చేసుకొనుటకు ఇదేవిధంగా బర్మా, జపాన్, సింహళం, మలయా, ఇండోనేషియా, యునైటెడ్ కింగ్‌డంతో ఒప్పందములు చేసుకొనివుంది.

బియ్యం సప్లయి చేయనందుకు అప్పు ప్రస్తావనగాని ఆర్థిక సర్దుబాటుప్రస్తావనగాని తాను చేయలేదని ఉపాఖండించేస్తూ అటువంటిది చేయటానికి తనకు అధికారం లేదని కూడ తారస్థాయిలో తీర్మానించారు.

"40 లక్షల టన్నుల బియ్యం మిగులు వుంటుందనేది కూడా ఊహాగానమే. అసలు ప్రస్తుతం బర్మాలో బియ్యం ఉత్పత్తి ఎక్కువగలదేగాని 35 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి కావచ్చని అంచనా వేయబడిందని మాత్రమే నేను అన్నాను. ఉత్పత్తిలో మార్పువచ్చినట్లు బర్మా ఎరుపుతి చేస్తోంది. అందులో ఇండియాకు పెద్ద శాతం వచ్చింది. రెండుదేశాల మధ్య ఉత్తరాలు నడిచే స్నేహ సంబంధాలను బట్టి బర్మా ఇండియా అవసరాన్ని గుర్తించి ప్రాధాన్యం ఇస్తూ వేలుంటుందని కూడ ఉక్విన్‌సా అన్నారు.

హెచ్చు ధరలకు అమ్మే వర్తకుల ధాన్యం జప్తు

ధరలు పెంచకుండా చేయడానికి భారత ప్రభుత్వ ప్రతిక్రియ

'ఆంధ్రపత్రిక విలేఖరి'

న్యూఢిల్లీ, జూన్ 20 తిండిగింజల ధరల పెంపకాన్ని సమర్థంగా అరికట్టే శాసనం ప్రతిపాదించ ఆహారశాఖ మంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్ సంకల్పిస్తున్నారని లాబీవర్గాలద్వారా తెలుస్తున్నది. ప్రభుత్వంవారు నిర్ణయించేధరలకంటే హెచ్చు ధరలకు ఆహారధాన్యాలు అమ్మేవర్తకుల పరుగులను పరిపరుచుకొని కంట్రోలుధరలకు దాన్ని అమ్మడానికి ఈ శాసనం పోలీసులకు అధికారం యిస్తుందని లాబీవర్గాలవారు అంటున్నారు. హెచ్చు ధరలకు అమ్ముతున్నవారి విషయమై సమాచారం తెలిపేవారికి బహుమానం యిస్తారు.

బందరు తాలూకా రచయితల ద్వితీయ వార్షికోత్సవసభ

బందరు, జూన్ 19 బందరు తాలూకా రచయితల ద్వితీయ వార్షికోత్సవము ఆదివారం సాయంకాలము లక్ష్మీరుద్రణాలయమున శ్రీ చిట్టూరి బాలకృష్ణశాస్త్రిగారి అధ్యక్షతను జరిగినది. తాలూకా రచయితలసంఘ కార్యదర్శి శ్రీ కోగండి దుర్గామల్లికార్జునరావు నివేదిక చదివారు. శ్రీయుతులు మరింగంటి శేషాచార్యులు, శ్రీరాం నిరంజనశ్యామకవి, అబటపలి హనుమంతరావు గురజాడ రాఘవశర్మ, కాశాని నరసింహారావు చిత్రిపు హనుమంతరావు, పేరుమళ్ళ రామచంద్రరావు గార్లు రచయితల విధులు, మంచిరచనల ప్రయోజనముల గూర్చి ఉపన్యసించారు. యువకులలో పారస్వతాభిరుచి పెంపొందించుటకు, ప్రాచీన, మధ్యయుగ ఆధునిక, సంస్కృతి, ఆంధ్ర రచయితల రచనయందలిముఖ్య భాగములు ప్రచురింపవలసిన అధ్యక్షులు సలహా యిచ్చారు. తదుపరి ఆంధ్ర సారస్వత, సాంస్కృతి అభివృద్ధి పోషణకై ఆంధ్రరాష్ట్రమును సత్వరమే కేంద్రప్రభుత్వము నిర్మించాలని సభవారు తీర్మానించిరి.

ప్రొద్దుటూరులో మద్యనిషేధ నేరాలు

ప్రొద్దుటూరు, జూన్ 18 16 తేదీ రాత్రి నలుగురు మనుష్యులు 26 గాలనుల దొంగసారాయిని యీ పూరిలోకి తీసికొనివస్తూయుండగా, జాగ్రత్తగా పొంచియుండి ప్రొద్దుటూరు ఎట్టణ స్టేషను పోలీసు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ బి కి రామయ్యగారు సిబ్బంది పట్టుకుని అరెస్టుచేశారు. యీ విషయం పోలీసుశాఖవారు దర్యాప్తు చేస్తున్నారు.

యీ పూరిలో దొంగసారాయి నేరాలు ఎక్కువగా యుండడంవలంగా పట్టణపోలీసువారు సారా అమ్మేవారిని, సారా దిగుమతి చేసేవారిని పట్టుకుంటున్నారు. (స్వ వి)

ప్రొద్దుటూరు మున్సబు కోర్టు

ప్రొద్దుటూరు, జూన్ 18 తేదీని కలుపుల అనంతరం అడిషనల్ మున్సబు కోర్టు యీ 18 వ తేదీన తెరిచారు. ప్రస్తుత రోర్డాట్లుప్రకారం సివిల్ వాజ్యాలన్నీ ప్రిన్సిపాల్ కోర్టులోను, క్రిమినల్ వ్యాజ్యములన్నీ అడిషనల్ కోర్టులోను విచారింపబడతాయి. ప్రిన్సిపాల్ మున్సబు శ్రీ కె కె రేణుగోపాల్ ముదలియారుగారు, బదిలీ అయిన తరువాత, అడిషనల్ మున్సబు శ్రీ శేషగిరిరావుగారు ప్రిన్సిపాల్ మున్సబుగా నియోగింపబడ్డారు. కెంటరమణ అను కొత్తయినను అడిషనల్ మున్సబుగా నియమించారు. (స్వ వి) 20-6-52

తెలుగు షార్టుహాండు

పిల్లమగారి అదుపరికదలకంపై వ్రాయబడినది. వెల రు 8/ దీనికి 'కీ' వెల రు 3/ పోస్టేజి ఉచితం. అర్థరుతోపాటు అధ్యాపకులు 1/ తప్పక పంపాలి.

ఈరంకి సూర్యనారాయణ,
పాలకొల్లు వ గోదావరి జిల్లా

పెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా 1952-53 సంవత్సరమునకు నెల్లూరు గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో కొన్ని ఆహార పదార్థములు కంట్రాక్టుపద్ధతి పై సప్లయి చేయుటకు 27-6-52 తాదు మధ్యాహ్నం 3 గంటల లోగా చేరునట్లు సీలువేసిన పెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములతో కలిపి పెండరు ఫారములు పై ఆఫీసునుండి పొందవచ్చును. పదరు పెండరు ఫారము పొందుటకు "XVIII మెడికల్ మినలేనియస్ రిసీప్టు" అను తిర్షిక్రింద రు 8/-న్ను (అయిదు రూపాయలు మాత్రమే) సబ్సిడియరీ VIII ఇతర టాక్సులు అను తిర్షిక్రింద 0-1-8 (ఒక అణా మూడు పైసాలు మాత్రము) చెల్లించి పదరు చలానాలు దాఖలు చేయవలెను.

(సం) ఏ గోపాలంసంబియార్,
ఎం ఆర్ సి ఎస్ ఎల్ ఆర్ సి పి,
జిల్లా మెడికల్ ఆఫీసరు, నెల్లూరు.

సదరన్ రైల్వే గ్రేయిను పాపులకు సరకుల సప్లయికి పెండర్లు

గ్రేయిను పాపులకు కొబ్బరినూనె సప్లయి చేయుటకు, పెండర్లు, చేర్మన్, జాయింట్ వర్క్స్ జాయింట్ బోర్డు, సదరన్ గ్రూప్ C/o కంట్రోలర్ ఆఫ్ గ్రేయిన్ పాపులు, సదరన్ రైల్వే, మద్రాసు లీస్ స్టేష

ఆంధ్రవ్యాయామ కళాశాల నిధికి స్థానిక సంస్థల విరాళాలు

ప్రభుత్వ అనుమతి

విజయవాడ, జూలై 19 ఆంధ్రదేశములోని స్థానిక సంస్థలు ఆంధ్ర వ్యాయామ శిక్షణ కళాశాల నిధికి తమ శక్త్యానుసారము విరాళములనివ్వవచ్చని ప్రభుత్వమువారు ఉత్తర్వులు జారీ చేశారు.

ఆంధ్రదేశములో 32 పురపాలక సంఘములు, 12 జిల్లా బోర్డులు, సుమారు 200 పంచాయితీబోర్డులు ఉన్నవి

మొదటి తరగతి పురపాలక సంఘాలు జిల్లాబోర్డులు తలకొక 10,000 రూ॥ 2 వ తరగతి పురపాలక సంఘాలు రూ 2,500 చొ॥ 3 వ తరగతి పురపాలక సంఘాలు రూ 1 500 చొ॥ మేజరు పంచాయితీ బోర్డులు రూ 500 చొ॥ విరాళముల నివ్వవలసిందిగా యిటీవల జరిగిన కళాశాల కమిటీవారు అర్థించారు. ఈ స్థానిక సంస్థలు అన్నీ యీ విధంగా విరాళముల నిచ్చినచో సుమారు 3 లక్షల రూ॥ లు రాగలవని ఆశిస్తున్నారు.

ఈ విరాళముల నిచ్చు సందర్భములో తమ ఆర్థిక స్థోమతను పరిశీలించి ముందుగా తమ ఆధికారి అనుజ్ఞ పొందితే కళాశాల స్థాపనకు విరాళములనిచ్చుటకు ప్రభుత్వము ఆహ్వానించింది

కళాశాలకు వలసిన భవనములు అద్దె రుసంపాదించి, తరోజే స్వాధీనము చేసుకోవబడింది

కళాశాల ప్రారంభోత్సవ మునకు శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారి గారు వచ్చుటకు అంగీకరించారని వారి కనుకూలంగా యుండుటకు కళాశాల ప్రారంభోత్సవము ఖహుశా ఆగస్టు మొదటివారంలో జరుగగలదని తెలుస్తున్నది

ప్రభుత్వము అనుమతించిన విద్యార్థుల సంఖ్య 100 కావడమువలన, జిల్లా బోర్డులు, మునిసిపాలిటీలకు ప్రభుత్వ "స్టయిఫండు"లు యిచ్చి చదివించే వారి కేవలార్థిగా పాలవని, అంగువలన ఇతర విద్యార్థులకు ప్రవేశము దొరకుట కష్టమేకూడవని భావిస్తున్నారు. కాని ఇప్పటికే సుమారు 300 వరకు దరఖాస్తులు వచ్చినందున దరఖాస్తులు పంపుటకు ఆఖరు గడువు జూలై 31 కావటం వలన కనీసము మరొక 100 మంది విద్యార్థులను చేర్చుకొనుటకైనా ప్రభుత్వము అనుమతించినచో చాలమంది విద్యార్థులు ప్రవేశము దొరకక, నిరుత్సాహ పడిపోగలరని భావిస్తున్నారు.

విద్యా సౌకర్యం

పశ్చిమకృష్ణా రాజకీయ యోధులసభ విజ్ఞప్తి

విజయవాడ, జూలై 18 పశ్చిమ కృష్ణాజిల్లా రాజకీయ యోధుల సమావేశం, రాష్ట్ర రాజకీయ యోధుల సంఘ ప్రధాన కార్యదర్శియగు పసుపులేటి కృష్ణమూర్తిగారి అధ్యక్షతన యీనెల 15వ తేదీ యిభట లక్ష్మీటాకీసులో జరిగింది

అధ్యక్షులు, రాజకీయ యోధులకు భూప్రదానము చేయుటకై, లోగడ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీము చాలా మంచిదని ఆ ప్రభుత్వాన్ని అభినందించారు ఆస్కీముపట్ల ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం రాజకీయ యోధుల గౌరవ ప్రతిష్ఠలకు అవమాన కరంగా ఉన్నదని విమర్శించారు కాంగ్రెసు పునర్నిర్మాణ కృషిలో తోడ్పడాలని రాజకీయ యోధులకు విజ్ఞప్తిచేశారు సభలో కొల్లి మాధవరావు, అన్నవరపు సుబ్బారావు సుప్త, యర్రోజు మాధవాచార్యులు తమ్మన పెదసత్యంగారలు ఉపన్యసించిన పిమ్మట యీదిగువ తీర్మానాలు ఆమోదింప బడినవి

కాంగ్రెసు సంస్థ పునర్నిర్మాణమై వెనుకటి పటిష్టతను పొందాలంటే రాజకీయ యోధులను పూర్వపు స్థాయిలో గుర్తించాలి.

రాజకీయ యోధుల ఎల్లలందరికీ పెన్షనుకానీ విద్య పూర్తిఅగువరకూ ప్రభుత్వం ఉచిత విద్యా సౌకర్యాన్ని కల్పించాలి

అర్హతగల రాజకీయ యోధులకు యింతవరకూ భూములు మంజూరు చేయబడనివారికి ఎట్టి ఆలస్యము లేకుండా వెంటనే భూములను మంజూరు చేయాలి

రాజకీయ యోధులుగా భూములు పొందినవారిలో చాలామంది నిరుపేదలని, యిటీవల మద్రాసు ముఖ్యమంత్రి గుర్తించినందులకు సభవారు హర్షించారు అట్టి పేద రాజకీయ యోధులకు మంజూరైన భూములను పాసుచేసికొనుటకుగాను, వ్యవసాయ ఋణములు, తిరుణము మించిపోక మునుపే మంజూరు చేయవలసినదని కృష్ణాజిల్లా కలెక్టరుగారిని కోరుతూ సభవారు తీర్మానించారు

జూలై 16వ తేదీన తెనాలిలో జరిగిన ఆంధ్రరాష్ట్ర రాజకీయ యోధుల మహాసభ తీర్మానాలను బలపర్చారు ఈ ఎంపికమునకు అధ్యక్షులుగా ఈమని రాజరత్న శర్మగారిని ఉపాధ్యక్షులుగా తుమ్మల పెదసత్యం గారిని, ప్రధాన కార్యదర్శిగా వీరమూచనేని రామకోటయ్య గారిని, సంయుక్త కార్యదర్శులుగా గారపాటి శ్రీనివాసరావు యర్లపాటి శివరామయ్యగార్లను యింకో ఇరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. (స్వ వి)

ఖద్దరు ఉత్పత్తి విక్రయాలపై నిర్బంధాలను తొలగించాలి

ప్రభుత్వానికి ఆంధ్రరాష్ట్ర ఖద్దరు ఉత్పత్తి విక్రయిదారుల మహాసభాధ్యక్షుని విజ్ఞప్తి

తేపల్లె, జూలై 21 నేడిక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర ఖద్దరు ఉత్పత్తి విక్రయదారుల మహాసభకు అధ్యక్షతవహించిన దామర్ల రమాకాంతరావు గారు ఖద్దరు పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహించవలెనని, యిందుకు తొలి చర్యగా, ఖాదీ కంట్రోలు ఆర్డరును రద్దుచేయాలని విజ్ఞప్తిచేశారు

"స్వాతంత్ర్య సముపార్జనానంతరం కాంగ్రెసుసంస్థ, పెక్కు రాజకీయ పార్టీలలో తానొక పార్టీగానే తయారగుటచేత, ఖద్దరుకు జనసామాన్యంలో ఆదరాభిమానములు తగ్గినవి దానికి తోడు, ప్రభుత్వకంట్రోలు ఆర్డరువల్ల ఖాదీ పరిశ్రమకు అభివృద్ధి మందగించి ఉత్పత్తి విక్రయములు పడిపోయినవి ఖద్దరుమగ్గములు రాట్నములు ఆగిపోయినవి ఖద్దరు ఉత్పత్తి విక్రయాలపై నిర్బంధాలు తొలగించి పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలి అని విజ్ఞప్తిచేశారు

ఈ మహాసభలో గ్రామాభ్యుదయ శాఖామంత్రి యస్ బి పి. పట్టాభిరామారావుగారు ప్రారంభోపన్యాసం చేశారు రాష్ట్రం నలుమూలలనుంచి ఖాదీ ఉత్పత్తిదారులు, విక్రయదారులు మహాసభకు వచ్చారు ఆహ్వాన సంఘాధ్యక్షుడు అక్కల కోటయ్య గారు ప్రతినిధులకు, సభికులకు స్వాగతమిస్తూ మహాసభవారు ఖాదీ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన తీర్మానాలను గావించి ప్రభుత్వంయెదుట ఉంచగలరని ఆశిస్తున్నానని అన్నారు

"వస్త్రజులు ఖద్దరుధారణ తమ ముఖ్య కర్తవ్యమని భావించి, అసంఖ్యాకులైన సోదరప్రజలకు పనిచూపించగల పరిశ్రమ ఖాదియేనని ధరవౌకగ్రయములను అణాలు పైసలలో లెక్కచూచుకొనక పెట్టుబడిబార్లు దోపిడికి అవకాశములేకుండా గ్రామప్రజలధనమును గ్రామాల్లో నే ఉంచగలిగింది ఖాదీయేనని భావించి, ఖాదీపరిశ్రమను ప్రోత్సహించాలని విజ్ఞప్తిచేశారు జాతీయ స్వాతంత్ర్య పోరాటం సందర్భంలో ఖద్దరు కట్టిన వేలానికి లాటి దబ్బలు, జైళ్లు పంప్రాప్తమైనవి ఖద్దరు ధారణకై యిన్నికష్టాలకోర్చిన జాతీయ వీరులు అధికారము చేతికివచ్చి నతరువాత ఖద్దరును మరచిపోవడం చాలా శోచనీయమని విమర్శించారు.

మిల్లుల అభివృద్ధిని లక్ష్యముగా పెట్టుకొన్నంతకాలము ఖద్దరు అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేసే పథకాలన్నీ ప్రజలకళ్ల నీళ్లుతుడుపులే కాగలవని హెచ్చరించారు మద్రాసు రాష్ట్రమునగా 7 లక్షల మగ్గాలు పనిచేసేస్థితోజుకు కనీసం 5 గజాల చొప్పున సాలుకు 126 కోట్ల గజాలబట్ట తయారుకాగలదని, యిది పగటున మనిషికి 20 గజాల చొ॥ వరకోట్ల 30 లక్షల మందికి పంచిపెట్టవచ్చునని, యీ పరిశ్రమవల్ల 30 లక్షలమంది పారిశ్రామికులు పాట్టగడుపుకోవచ్చునని, దేశీయ మొత్తింపసంగతి ఎలాఉన్నా మద్రాసు రాష్ట్రం వస్త్రం విషయంలో స్వయం పోషకం కావచ్చునని, కాబట్ట మన రాష్ట్ర మంత్రులు, చేనేత పరిశ్రమల అభివృద్ధికి మాటలేగాక మార్గాన్ని అవలంబించాలని కోటయ్యగారు అర్థించారు

1949 ఖాదీ డెవలప్ మెంటు ఆర్డరువల్ల ఖాదీ పరిశ్రమ చాలా నష్టపడిందని ప్రభుత్వం తక్షణమే ఆ ఆర్డరు రద్దు చేయాలని విజ్ఞప్తిచేశారు

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షులు పుమాకాంతిరావుగారు తమ ప్రసంగంలో యిలా అన్నారు

"ఖద్దరుకు రాజకీయాలతో ముడిపెట్టినంతకాలము దాని ప్రతిభ బాగానే ఉన్నది కాని నేడు ఖద్దరు రాజకీయాలకు దూరమవుతున్నది స్వాతంత్ర్యసముపార్జనానంతరం కాంగ్రెసు స్వాతంత్ర్యి ఎపాసువుల సంస్థగా కాక రిపబ్లిక్ రాజకీయపార్టీలలో తానొక రాజకీయపార్టీ కాగానే ఖద్దరుకున్న స్థానముగూడా తగ్గినది కాంగ్రెసువారొక్కరే ఖద్దరు ధరించుట జరుగుతున్నది వారిలోగూడా యే కొద్దిమందో, విధిగా ఖద్దరు వేసుకొంటున్నారు

నేడు ఖద్దరు పారిశ్రామికులు తేల్చుకోవలసిన విషయమొక్కటే అది ప్రస్తుత ప్రభుత్వాలకు గాంధీజీ ఆర్థిక విధానంపై నమ్మకం ఉన్నదా? అంటే మహాత్ముని ఆర్థిక విధానం అనులజరుపుతారా అని ఈ సమస్యకు ప్రభుత్వం యిచ్చు ప్రత్యుత్తరాలపై ఖాదీ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడి వున్నది నామటుకు నాకు ప్రభుత్వం గాంధీజీ ఆర్థికవిధానాన్ని అనులజరుపుతుందన్న నమ్మకం లేదు

కుటీర పరిశ్రమలపై ప్రభుత్వం అభిమానం ప్రకటించుట గాని వాటి విషయమై శ్రద్ధమాత్రం శూన్యం ఇందుకు ప్రధాన కారణం కుటీర పరిశ్రమలు భారీ పరిశ్రమల ప్రక్కన నిల్వ లేవనుకంటేనే ఇది స్పష్టముచేయకుండా కుటీర పరిశ్రమలను ప్రోత్సహించెదమని చెప్పుట ప్రజలను తిమ్మతాము మోసగించుటే కాబట్టి ప్రభుత్వం కుటీర పరిశ్రమలయెడ తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించుట చాలా అవసరం

ఖాదీ కంట్రోలు ఆర్డరు

ఖద్దరు పరిశ్రమాభివృద్ధి మందగించుటకు కారణాలు చెబుతూ అధ్యక్షులిలా అన్నారు

"ఖాదీ కంట్రోలు ఆర్డరు ప్రకారం మిల్లు నూలుతోగాని, మిల్లు బట్టలతోగాని సంబంధం గల వ్యక్తులు సంస్థలు ఖాదీ వస్త్రము ఉత్పత్తికి గాని విక్రయమునకుగాని అనర్హులు ఈ ఆర్డరుకి పూర్వము ఖద్దరును ఉత్పత్తి చేయు అనేక చేనేత సహకార సంఘాలు ఖద్దరు షాపులు లైసెన్సులకు దరఖాస్తులు చేయక ఖద్దరు ఉత్పత్తి, విక్రయములను మానుకొన్నవి 10, 15 మగ్గములు వేయించుకొను ఖాదీ ఉత్పత్తిదారులు లైసెన్సులకు దరఖాస్తు చేసినప్పటికి వారికి లైసెన్సులిచ్చుట లేదు స్వంతముగా ఖాదీ ఉత్పత్తిచేసుకొని అమ్ముకొనువటు వంటి అనేక మంది ఖాదీ ఉత్పత్తిదారులకు గూడా యీ ఆర్డరువల్ల ఖాదీ ఉత్పత్తిచేయ వీలులేకపోయినవి ఫలితమ ఖద్దరు ఉత్పత్తి విక్రయములు పడిపోయినవి

పై ఆర్డరు ప్రకారం నూలు కిమ్మతు మజూరీ కమీషన్ కలిపి వస్త్రముల యొక్క ఉత్పత్తిరేటు నిర్ణయింపబడును ఏ పరిస్థితిలో నూ, యీ ఉత్పత్తిరేటును హెచ్చించి అమ్మవారు యిందువల్ల ఖాదీ మార్కెటులో మార్పులు సంభవించినపుడు ఉత్పత్తిదారులు, విక్రయదారులు విశేషంగా నష్టపడినారు 1951 నుండి ధరలు తగ్గుముఖం చూపి యిప్పటికి 0-8-0 గజానికి తగ్గినవి యిందువల్ల, పెచ్చు ఉత్పత్తిరేట్లలో తయారైన వస్త్రముల నిల్వలన్నిటినీ నష్టమునకు అమ్ముకోవలసి వచ్చినది ఖద్దరు పరిశ్రమలో, యీ ధరల తగ్గుదలవల్ల నష్టపడని వారెవరూ లేరని చెప్పాలి

ఈ ఆర్డరువల్ల ఖద్దరు పోకవ్యాపారానికి అవకాశం లేకుండా పోయింది

1949 కి పూర్వం ఖద్దరు పోకవ్యాపారానికి బెజవాడ కేంద్రంగా ఉంటూ వివిధరకాల ఖద్దరవస్త్రాలకు సెలకైనదిగా ఉంటుండేది ఎప్రాంతపు ఉత్పత్తిదారునికైనా బెజవాడ వెళ్లినపరకు ఖర్చునునని నమ్మకం ముండేది సీజన్ ఉన్నా లేకపోయినా వ్యాపారం సాఫీగా జరుగుతుండేది ఇప్పుడు అలాంటి అవకాశం లేనందున పేటీరూపాచిన్న ఉత్పత్తిదారుడు పరకు అమ్ముకొనికి విజయనగరం కాకినాడ శ్రీకాకుళం మొదలగు ప్రాంతముల విక్రయదారులైన ఆధారపడవలసి వస్తున్నది సీజన్ లేనప్పుడు హోల్ సేల్ వ్యాపారస్తుడు ఆదుకొనే వారు ఇప్పుడు ఉత్పత్తిదారులే పెట్టుబడి నిల్వచేయాల్సివస్తున్నది ఫలితం ఉత్పత్తి విక్రయములు పన్నగిలిపోతున్నది

ఖాదీ కంట్రోలు ఆర్డరవల్ల ఒక ఉత్పత్తిదారు తన పరకును ఫలానా విక్రయదారునికి అమ్మవలెనని విక్రయదారుడు తనకు కావలసిన పరకును ఫలానా ఉత్పత్తిదారునివల్ల కొనాలని ప్రభుత్వమే నిర్బంధించి ఈసంవత్సరం నుండి యీపద్ధతి అమలు జరుగునులంకె అనునది ఉత్పత్తి విక్రయదారుల మధ్య స్వతస్సిద్ధముగా పరస్పర విశ్వాసము తయారగు రకముల తావు తుటీటన్నింటినిబట్టియేర్పడాలి గాని ప్రభుత్వ బలవంతింపైగాదు, అమ్మకములు లేనిచో వ్యాపారి యింకోన్యాపారము చేసుకోవచ్చును గాని ఉత్పత్తిదారులు అమ్మకము ఉన్నన్నా లేకపోయినా మగ్గములను పోషించక తప్పదు ఒకవేళ మగ్గములను వదలుకొన్నచో మరియొక పర్యాయము మగ్గములను ఉత్పత్తిదారుడు చేరదీయలేడు కాన ఈలంకె పద్ధతిని ప్రభుత్వం అమలుజరుపరాదని విజ్ఞప్తిచేయుచున్నాము

వడుకునూలు లైసెన్సు పొందిన ఉత్పత్తి విక్రయదారులు 10 వేల రూలకు మించిన వ్యాపారంచేసే 100 రూలు 10 వేలకులోపు 5 వేల రూలకు పైనా వ్యాపారంచేస్తే 50 రూలు డిపాజిట్లు చెల్లించాల్సి ఉన్నది ఈ కొద్ది పెట్టుబడితో వ్యాపారం చేయువారు యీ డిపాజిట్ కట్టుటకు వెనుకాడుతున్నారు కనుక యీడిపాజిట్ పద్ధతి తీసివేయాలి నూలు వ్యాపారస్థులపై లైసెన్సు ఫీజులో తీసివేయడము గూడా చాల అవసరం కనుక ఖద్దరు పరిశ్రమను, అభివృద్ధి పొందాలంటే ఉత్పత్తి విక్రయాలపై ఎట్టి నిర్బంధములు ఉండరాదు ఈ పరిశ్రమలలో ఉన్నవారుగూడా వెనుకటి పరిస్థితులను విస్మరించి వర్తమాన పరిస్థితులకు అనుకూలంగా పరిశ్రమను సాగించాలి అంటే ఖద్దరు జనసామాన్యమువకు అందుబాటులో ఉండునట్లు తగ్గారుచేస్తు పరిశ్రమ అభివృద్ధి పొందుటకు తోడ్పడాలి"

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street Madras.

బళ్లారి జిల్లా ఆంధ్రకాంగ్రెసు

మండల కమిటీల ఏర్పాటు

ఆదోని, జూలై 18 బళ్లారి జిల్లా ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం యిటీవల అధ్యక్షులు పి లోకిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది ఆదోని ఆలూరు రాయదుర్గం తాలూకాలలో ప్రతి రెవెన్యూ ఖర్చాకు ఒకమండల కమిటీని యేర్పాటుచేయుటకు నిశ్చయించారు ఆదోని తాలూకాలో, ఆదోని, పెద్దతుంబళం, కోడిగి, కాతాళం, నందివరం, ఎమ్మిగనూరు, ఖర్చాల మండలకమిటీల ప్రథమ సమావేశం యేర్పాటు చేయుటకు జిల్లాకాంగ్రెసు సంయుక్త కార్యదర్శి వారం భీమప్ప గారిని నియమించారు

ఆలూరు తాలూకా, ఆలూరు చిప్పగిరి పెద్దహోలూరు హొళగుండి ఖర్చాల మండలకమిటీల సమావేశాలు జరుపుటకు హెచ్ కేశవరెడ్డి, ఎ సి పాపయ్యచౌదరిగార్లను నియమించారు రాయదుర్గం తాలూకా, రాయిదుర్గం కణికల్లు, బొమ్మనహాళు, హీరేహాళు ఖర్చాల మండలకమిటీల ప్రథమ సమావేశాలు జరుపుటకు హెచ్ కేశవరెడ్డిగారిని నియమించారు ఆదోని ఆలూరు తాలూకాలలో మండలి కమిటీల సభ్యులను నియమించారు రాయదుర్గం తాలూకా ప్రతినిధులు కార్యవర్గ సమావేశానికి 3 సంవత్సర కమిటీల సభ్యులను నియమించే అధికారం జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శికీయడమైంది

పట్టణ కాంగ్రెసు అడహాక్ కమిటీలు

కోడిగి పట్టణం శ్రీ కృష్ణం హనుమంతయ్యశెట్టి అధ్యక్షుడు, ఎన్ హనుమంతయ్య ఉపాధ్యక్షుడు, మురవణి శేషయ్య శెట్టి కార్యదర్శి, చోళయ్య అక్కల లక్ష్మయ్య కార్యవర్గసభ్యులు

గాయదుర్గం శ్రీ ఆనూరు ఓబళాచార్లు, కె శేరప్ప (కన్వీనరు) జి వి రామచంద్రప్పశెట్టి, జి నాగభూషణం, కె ఏకాంతిప్పశెట్టి, బసవనగౌడు, బుట్టాబసవప్పగార్లు శాసనసభలోని ప్రతి కాంగ్రెసు సభ్యుడు తన నియోజకవర్గంలో 5 వేల మంది ప్రాగమిక సభ్యులను, పార్లమెంటు సభ్యుడు 5 వేల మందిని, రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు వెయ్యిమందిని జిల్లాకాంగ్రెసు సభ్యుడు 500 మందిని తాలూకా పట్టణ కాంగ్రెసు సభ్యుడు 250 మంది మండల కమిటీ సభ్యుడు 100 మందిని చేర్పించాలని ఆదేశించారు జిల్లాలోని కాంగ్రెసు ఎం ఎల్ ఎ లు, యం పి లు తమ వచ్చే నెలవారీ జీతభత్యాలలో తోచినంతగా జిల్లా కాంగ్రెసు సంఘానికి విరాళాలివ్వవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

జిల్లా కాంగ్రెసుసంఘ సమావేశాలకు జిల్లా ఎం ఎల్ ఎలు, హాజరుకావందుకు చాలా చింతిస్తూ, యికముందైనా హాజరు కావాలని కోరారు.

ఆంధ్రరాష్ట్రం

ఆంధ్రుల చిరకాలవాంఛితమైన ప్రత్యేకరాష్ట్ర సిద్ధికై స్వామి సీతారాం అవలంబించిన ఉపవాసదీక్ష ఫలితంగా వారి ఆరోగ్యస్థితిపట్ల సభవారు ఆందోళన వెల్లడించారు పశ్చర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని అర్థించారు

కృష్ణా పెన్నార ప్రాజెక్టు ఈ ప్రాజెక్టువల్ల రాయలసీమకూత్రం ఉపయోగం లేదని రాయలసీమ ప్రజానీకం ఆక్షేపణ తెలుపుచున్నది కనుక ఈ ప్రాజెక్టువల్ల లభించే నీరు రాయలసీమకు ఉపయోగపడునట్లు చేయుటకు ప్రభుత్వం ప్రయత్నించాలి" అని మరో తీర్మానం చేశారు

ధాన్యంపై కంట్రోలు ఎత్తివేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు ఈ విధానం జయప్రదమయ్యేట్లు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

తిరుపతి దేవస్థానం

కొత్తసత్రంలో నీటిసరఫరా అభివృద్ధికి 5 వేల రూల మంజూరు

తిరుపతి జూలై 19 తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం వారు చైర్మన్ వి యస్ త్యాగరాజ మొదలియార్ గారి అధ్యక్షతన యీ నెల 16 వ తేదీన సమావేశమై దేవస్థానం తాలూకు కొత్తసత్రంలో నీటి సరఫరా అభివృద్ధి 5 వేల రూలను మంజూరు చేశారు

తిరుచానూరులోని సుందరరాజస్వామి, ఉభయ తాయారుల ఉత్సవ మూర్తులకు బంగారు పూతపూసిన కవచములు కిరీటములు హస్తకమలములను అమర్చే నిమిత్తం కావలసినడబ్బు మంజూరుచేశారు గోవిందరాజస్వామి ఆలయములలో ఆరాధన, తిరుమంజనం పాత్రలకోసం 5400/-లు మంజూరు చేశారు

తిరుమల శ్రీ ఉత్సవార్లకు బంగారు పూత పూయబడిన సింహాసనం కోసం 8600/-లు మంజూరు చేశారు తంజావూరుజిల్లాకు చెందిన పి యస్ వీరస్వామి ఎల్లను వెంకటేశ్వరస్వామి ఆస్థాన నాదస్వర విద్వాంసులుగా నియమించుటకు నిశ్చయించారు

తిరుమల తిరుపతిదేవస్థానం కమిటీ మాజీ సభ్యులను కోకా అప్పారావు నాయుడుగారి మృతికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానం చేశారు

పోలీసులపై మూల పాలెం దౌర్జన్యం

9 మంది పల్లెకారుల అరెస్టు

విశాఖపట్టణం, జూలై 21 క్రితం ఆదివారం ఉదయం మూలపాలెం గ్రామంలో కొందరుపోలీసులపై దౌర్జన్యం జరిపిన కారణంగా, స్థానిక పోలీసువారు, రాలుగు రోజులుగా మూలపాలెం వాసుపల్లిపాలెం గ్రామాలలో దర్యాప్తుచేసి 9 మంది పల్లెకారులను అరెస్టుచేశారు జిల్లా అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు, కె యస్ వెంకట్రామన్‌గారు కొంతమంది పోలీసులను వెంటబెట్టుకొని, రిషికొండ, ఉప్పాడవాసువయ్యపాలెం భీమునిపట్నం, కాలిచేరుకొండ, బాకలిపాలెం గ్రామాలకువెళ్లి ఆచూకీ తీశారు

చేరస్థులు ఎక్కి పారిపోయినవనావ, వాసువయ్యపాలెం గ్రామంవద్ద పట్టుబడిందట వాళ్లు పారిపోయిన త్రోవనేపోయి పోలీసులు నిందితులను అరెస్టుచేశారు

చెరిబూయనచిన్న మరొకడు అరెసు అయినారు ఇంకొకడు పరారీలో ఉన్నాడు రెండు ముంజేతులకు తీవ్రంగా గాయాలైన సబ్ ఇన్‌స్పెక్టరు సి హెచ్ గణపతిరావుగారు చికిత్స పొందుతున్నారు (స్వ వి)

పాణ్యంలో హైస్కూలు

పాణ్యం, (నందాల తాలూకా) జూలై 19 ఈ గ్రామంలో ఉన్నతి ప్రాథమిక పాఠశాలను, హైస్కూలుగా మార్చారు ఈ ఉదయం 9 గం॥ లకు వేదోక్తంగా ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంలో పౌరసభి ఏర్పాటు చేయబడింది హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన ఆర్ రామిరెడ్డిగారిని సభికులకు పరిచయపరచారు

బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు తింటిలి ధనంజయ్యగారి వందనాలతో కార్యక్రమం ముగిసింది

తొర్రిగడ్డ పంపింగు స్కీము

వెంటనే అమలుజరపాలని ఆయకట్టు రైతుల విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 18 తొర్రిగడ్డ పంపింగ్ స్కీము ఆయకట్టులోని రైతుల మహాసభ నిన్న మధ్యాహ్నం 2 గంటలకు, స్థానిక శాసనసభ్యులు, శ్రీ నీరుకొండ వంకటరామారావుగారిఅధ్యక్షతను, ముగ్గళ్ళ గ్రామములో జరిగినది అధ్యక్షులు శ్రీ అంకరాజు శంకరరావు మున్నగు పెద్దలు పలువురు యీ స్కీము ఉపయోగమును గురించి, సత్వరమే ప్రారంభించవలసిన ఆవశ్యకతను గురించి, ఉపన్యసించారు సుమారు 1000 రైతులు వివిధ గ్రామాలనుంచి వచ్చారు

రాజాజీ ప్రభుత్వము ఆహారధాన్యాలకంట్రోలు ఎత్తివేసినందుకు వారిని అభినందించుచూ, తొర్రిగడ్డ స్కీము వెంటనే అమలు జరిపించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ, ఏకగ్రీవముగా తీర్మానములు చేయబడినవి

తొర్రిగడ్డ పంపింగు స్కీము విషయము 1937 సం॥ రాజాజీ ప్రభుత్వం వాటినుంచీ, ఆలోచనలోవుండి స్కీం అందవాలు తయారయిపూడా, యింతవరకు ఆచరణలోనికి రాలేదు యీ స్కీము ఆచరణలోనికి రావటంవల్ల రాజమండ్రి తాలూకాలోని 26 గ్రామముల తాలూకు 8000 ఎకరములపల్లము, 5000 ఎకరముల మెర్కపాసులలోనికి వచ్చి, సం॥1 కి సుమారు 4000 టన్నుల ఆహారధాన్యముల అధిక ఉత్పత్తికి ఆధారభూతముగా వుంటుంది దీనికి రు 20 లక్షలు ఖర్చు అగుతుందని అంచనా వేయబడినది (స్వ వి)

జామీనుపై అరెస్టయినవారి విడుదల

రాగి ఎలెక్ట్రిక్ తీగల అపహరణ కేసు సందర్భంలో అరెస్టయిన రామిశెట్టి మునిస్వామిచెట్టి అతనినోదరుడు జామీనుపై విడుదల చేయబడినారు

ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టరు అరుణాచలరావుగారు యీ ఉభయులను అరెస్టు చేశారు వీరి గోడౌన్లలో పోదా చేయగా 250/- విలువగల ఎలెక్ట్రిక్ తీగలు కన్పించాయట

తిరుపతి మున్సిపాలిటీ నౌకర్లకు గృహవసతి

స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌లోని జవానులు మొదలగు కొద్దిపాట నౌకర్లకు గృహవసతి కల్పించే విషయం మద్రాసు ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది ఇందుకు సంబంధించిన కొన్ని వివరాలు పంపవలసిందిగా మద్రాసు ప్రభుత్వం, మున్సిపల్ కౌన్సిలుకు వ్రాసినట్లు తెలుస్తోంది స్వ వి

బియ్యం ధర తగ్గుదల

కంట్రోలు ఎత్తివేసిన తరువాత తిరుపతిలో పచ్చిబియ్యం పడి 0-18-0 ఉప్పుడు బియ్యం పడి 0-15 0 అమ్ముతున్నారు ఇదివరలో పచ్చిబియ్యం 1-4 0 ఉప్పుడు బియ్యం 1-8-0 అమ్మేవాళ్లు

కొండ్లపక్కన రాసులుగా పోసుకొని బియ్యం అమ్ముతున్నారు

కాకినాడలో ధాన్యము, బియ్యము ధరలు బాగా తగ్గాయి ఇంకా తగ్గనూచనలు కన్పిస్తున్నాయి బియ్యం పుష్కలంగా దొరకుతున్నాయి

కావలెను

ఫౌంటెన్ పెనలకు ట్రాపెలింగ్ ఏజంట్లు కావలెను జీతము రు 90/- డెయిలీ అలవెన్సు రు 3/-, ఇంటర్ క్లాసు ఫేర్ స్వంత అడ్రసు వ్రాసిన కవర్లు పంపనవారికి మాత్రమే జవాబు యివ్వబడును Fairburn & Co, Delhi

దక్షిణ రైల్వే

బెజవాడ జిల్లా - తూర్పు కాలువ మీద కడవకుదురు - చేటపాలెము మధ్యలో 205/21-22 మైలు వద్ద క్రొత్తగా వంతెన కట్టుటకు టెండరు.

దక్షిణ రైల్వే, రాయపురం, రీజినల్ ఇంజనీరుగారు పైపనికి పిలువబడిన టెండర్లు వారి ఆఫీసుకు 8-7-1952 తేది మంగళవారం సా 12 గంటల వరకు పంపగోరుచున్నారు

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపబడవలెను ఈ ఫారములు రీజినల్ అక్కౌంట్సు ఆఫీసర్, సెంట్రల్ రీజియన్, మద్రాసు 3, కు ఫారముల ఖరీదు క్రింద రు 10/ లు (పదిరూపాయలు మాత్రమే) చెల్లించి, అరసీదును హాజరుపెట్టి రీజినల్ ఇంజనీరువారివద్దనుండిపొందవచ్చును టెండరు ఫారముల ఖరీదు ఏ పరిస్థితులలో నైనను వాపసు చేయబడదు

టెండరు ఫారములు 7-7-1952 తేది సోమవారం సా 3 గంటలవరకు జారీ చేయబడును

టెండరుదార్లు తమ టెండర్లతో రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటును ఒరిజినలులో పంపవలెను.

బయానా మొత్తము రు 1,520/-లు రీజినల్ అక్కౌంట్సు ఆఫీసరు, సెంట్రల్ రీజియన్, మద్రాసు 3 కు 7-7-1952 తేది సోమవారం సా 3 గంటలు దాటకుండ, అడ్వాన్సుగా చెల్లించవలెను

పనిలు వచ్చినచో మించుకు 76,000/-లు

కనీసపు మొత్తపు టెండరునుగాని, ఏ టెండరును గాని అంగీకరించవలసిన బాధ్యత రీజినల్ ఇంజనీరుగారికిలేదు

గుడ్డను కొనుటకు పూర్వము "Sanforized" (సాన్ఫొరైజ్‌డ్) ప్రకటనలను చదివిన వ్యక్తియొక్క చిత్రము



కాని అది బిన్నీవారి సాన్ఫొరైజ్‌డ్ -క్రుంగించబడిన గుడ్డ అయి ఉండాలి

SANFORIZED

క్రుంగుదలకాకుండ బిన్నీ & కం SANFORIZED (సాన్ఫొరైజ్‌డ్) -క్రుంగించబడిన గుడ్డ మార్కును ఉపయోగించుటకు రిజిస్టరు అయినవారు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు

వస్త్రాంతరాలు